Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 17-9-42 * No. 157

315452

వెంటనే జాతీయప్రభుత్వ మేర్పడవలెను

కాంగ్రెసు నాయకులను వదలవలెను

భారతశాసనసభలో మస్లింలీగుసభ్యుని కోరిక

ప్రభుత్వ విధానముగూర్చి అసధికారసభ్యుల తీవ్రఖండన

(ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16—

భారతశాసనసభలో రాజకీయ పరిస్థితిని గురించిన చర్చ ప్రారంభమైనవిధము తృప్తికరముగా నున్నట్లు లాబీలో అనుకుంటున్నారు. చర్చ సౌమ్యంగా జరగటంకోసమే యేందరో సవరణల నుపపాదింపగోరినా, అనుకున్నట్లుగానే, వారువాటిని ఉపసంహరించుకొనిరి. దోస్తుసింగు మున్నైనవారు సవరణల నుపపాదించినా వాటిమీద అనుకూల ప్రతికూల సమ్మతులు కావలెనని వారు కోరుతారనుకోటం లేదు. ఈచర్చలో అసభ్యంగా మతరాజకీయ వివాదాలు తలయెత్తకుండా జాగ్రత్తగా సభ్యులు మాట్లాడుచున్నారు.

మా క్వెలుగారి ప్రసంగాన్ని వైస్రాయి కౌన్సిలు సభ్యులంతా పరిశీలించారని యిప్పుడు అందరికీ తెలిసింది. మాక్వెలుగారు రాజకీయ విషయాలేమీ తమప్రసంగంలో యెత్తక పోయినా ఆనేగారు నూకాగారు చేయబోయే ప్రసంగాలలో రాజకీయ సమస్యను యెత్తవచ్చును. ఆనేగారున్ను యితర భారతీయ సభ్యులున్ను చర్చలుగా రవలంబించిన వైఖరితో తా మేకీభవించటం లేదనిన్ని, భారత రాజకీయ సమస్యను నూతన మార్గముల పరిష్కరించు నాలోచనలను ప్రకటించవలెననిన్ని బహిరంగంగా చెప్పి కొత్త ఆచారమును స్థాపించవలెనని అసెంబ్లీలోని అసధికారసభ్యులు వారిని కోరుతున్నారు. ఇప్పుడున్న ఆచారం ప్రకారం భారతీయ సభ్యులు వైస్రాయి కౌన్సిలు సమావేశంలో తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించటానికి వీలున్నా వైటపచ్చి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానానికి ప్రతికూలంగా మాట్లాడటానికి వీలులేదు. ఈ ఆచారంలో మార్పు వచ్చేటట్లు చేయటానికి వారు ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది.

బుధవారం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:—

చర్చ వివరములగూర్చి అసోసియేటెడ్ ప్రెస్‌వారీక్రిందవార్త పంపుచున్నారు:—

సెంట్రలు అసెంబ్లీలో నేడు మరల భారత రాజకీయపరిస్థితిపై చర్చ ప్రారంభమైనది.

నేడు మాట్లాడినవారిలో యస్. యం. జోషీ, సర్దారు సంత్‌సింగు, మాలానా

(4-వ పేజీచూడుడు)

సప్రూ జయకరుగార్ల ప్రకటన

ప్రభుత్వంప్రకటించుచున్న రాజనీతిశూన్యతకు విచారము

నిరోధ విధానపు ఖండన – ప్రతిష్టంభన తొలగింప సూచనలు

ఇందూరు, సెప్టెంబరు 16:—

చర్చలుగా విడివల యిందియాను గురించి పార్లమెంటుసభలో చేసిన స్టేటుమెంటును ఇరసిస్తూ సర్ తేజబహాదరు సప్రూ, ఎం. ఆర్. జయకరు గార్లిద్దరున్ను కలసి యీరీతిగా ఒక ప్రకటన చేశారు.

కామన్సు సభలో యిండియాను గురించి బ్రిటను ప్రధానమంత్రి చర్చలుగా విడివల చేసిన స్టేటుమెంటును మేము చాలా శ్రద్ధగా చదివాము. దానిని చదువగా మా కధికమైన ఆశాభంగము కలిగింది. ఇటువంటి వుపన్యాసంవల్ల స్థితిగతులు మరింత చెడిపోతాయే గాని యెంతమాత్రము బాగుపడవని మేము బాగా ఆలోచించియే తెలుపుచున్నాము. అమెరికా మొదలైన మిత్రమండలి దేశాలవారు దీనిని చదువుటవల్ల వారికి తిరిగి నమ్మకము కలిగితే కలగవచ్చును. చర్చలుగారీ రీతిగా వుపన్యసించుటకు నిశ్చయించుటలో మిత్రమండలి దేశాలలోని ప్రజల కిష్టవరకు కలిగిన ప్రతికూలాభిప్రాయము దీనివల్ల తొలగగలదన్న ఆశయే చర్చలుగారి ప్రధానోద్దేశ మేమో అనికూడా మేము భావిస్తున్నాము.

అమెరికగారి ఆరోపణలు

ఇండియామంత్రి అమెరికగారి వుపన్యాసమునుకూడా మేము చాలా శ్రద్ధగానే చదివాము. వీరిద్దరి వుపన్యాసములను నడిపిన పిమ్మట మాకు కొన్నిప్రశ్నలు కలిగాయి. "గాంధిగారి ప్రోత్సాహము వలన కాంగ్రెసువారు యిప్పుడు యిండియాలో వున్న ప్రభుత్వముయొక్క పరిపాలనము జరుగకుండా చేయవలెనన్న వుద్దేశముతో ప్రభుత్వమును ప్రత్యక్షముగా తిరస్కరించే పద్ధతిని స్థిరముగా అనుసరిస్తున్నారతి క్రిప్సుగారు యిండియానుంచి లండను వచ్చినవెంటనే స్పష్టంగా తెలిసింది." అని అమెరికగారన్నారు. అటువంటి మిక్కిలి ప్రమాదకరమైన పర్యవసానము కలుగకుండా చేయుటకు అమెరికగారున్ను యిండియా దొరతనమువారున్ను యేమైనా యేర్పాటులను చేశారా? అని యెట్టివి? అని అడుగుటకు భారతీయులకు హక్కువున్నది.

కాంగ్రెసు ప్రజాసంస్థ

కాంగ్రెసు ఇండియాలో అధికసంఖ్యాకులైన సామాన్య ప్రజల ప్రతినిధికాదని స్థిరపరుచుటకు చర్చిలుగారు చాలా ప్రయత్నం చేశారు. ఇదే బ్రిటనుదొరతనమువారి నిశ్చితాభిప్రాయమైన యడల విషమస్థితి కలిగినది మొదలు యిప్పటివరకు యీ మధ్య కాలమునం పంపిటను ముస్లింలీగు హిందూ మహాసభ మొదలైన అన్నిరాజకీయపక్షములు ప్రజలసందర్శిన్ని కూడా బ్రిటను దొరతనమువారెందుకు లెక్కచేయలేదు? కాంగ్రెసు ఇండియాలో అధికసంఖ్యాకులైన ప్రజల ప్రతినిధికాదని చర్చిలుగారు యిప్పుడు చెబుతున్న హాస్యకరమైన సాకునుగురించి సర్ స్టాఫర్డు క్రిప్సుగారేమంటారో మాకు తెలియడం లేదు. "సమాధానము కుదిరుటకు కాంగ్రెసు-ముస్లింలీగు యీ రెండు పార్టీలుమాత్రమే వప్పుకుంటే చాలును. ఈ రెండు పార్టీలవారితోను సమాధానము కుదిరేసూచనలు నాకు కనబడినయడల మార్పు కలుగుతుందని మీ రాశపడనక్కరలేదు." అని మే మిద్దరమున్నూ కలసి ఢిల్లీలో క్రిప్సుగారితో మాట్లాడినప్పుడు క్రిప్సుగారు మాతో చెప్పారు.

రాజప్రతినిధి కార్యసంఘం

యుద్ధం ఆరంభమైన పిమ్మట యీమూడేళ్లలోనైనా యిండియాలో కాంగ్రెసుతో సంబంధములేని యితరపార్టీల స్థితిని బలపరుచుటకు యిండియా దొరతనమువారు గాని అమెరికగారుగాని యేవిధమైన ప్రయత్నము నైనా చేశారా? క్రిప్సుగారు వెళ్లిపోయిన పిమ్మట రాజప్రతినిధి కార్యసంఘంలో భారతీయుల సంఖ్య పదింటికి హెచ్చించబడెను అని దొరతనంవారు చెప్పవచ్చును. ఇప్పుడు కలిగిన వివాదము ప్రభుత్వాధికారమును గురించిగాని సభ్యుల సంఖ్యను గురించికాదు. "ప్రభుత్వాధికారమును భారతీయులకు వశపరచవలెను. ఇండియాలో యిప్పుడున్న ప్రభుత్వం జాతీయ ప్రభుత్వంగా మారవలెను" అనే అన్నిపార్టీలవారున్నుకూడా ముఖ్యంగా కోరుతున్నారు. "తన కార్యసంఘం వారి సలహా ప్రకారమే రాజప్రతినిధి పనిచేస్తూ వుంటాడు అయినా వాగ్దానంచెయ్యండి" అని చివరకు కాంగ్రెసువారు క్రిప్సుగారినడిగారు. దానికి కూడా క్రిప్సుగారంగీకరించలేదు. ఇప్పుడుబలలోవున్న రాజ్యాంగవిధానం మారితేగాని యిది సాధ్యపడదు. యుద్ధం ముగిసేవరకు దీనిని మార్చడానికి వీల్లేదు, అని అప్పుడు క్రిప్సుగారు చెప్పారు. క్రిప్సుగారి సూచనలకు కాంగ్రెసువారంగీకరించి యున్నయడల రాజప్రతినిధి కార్యసంఘంలో భారతసభ్యుల సంఖ్య పదింటికంటే హెచ్చుగానే వుండియుండును.

వెనుకటిస్థితి యేమీమారలేదు. రాజప్రతినిధి భారతీయులైన కార్యవర్గసభ్యుల సలహా ప్రకారమే చేయవలెనన్న నిర్బంధం సామాన్యంగా రాజప్రతినిధికి లేదు. "ఇప్పుడు రాజప్రతినిధినిబంధనలకులోబడినరాజువలెనే పనిచేస్తున్నాడు" అని రాజప్రతినిధి కార్యసంఘము లోని భారతసభ్యులలో వకరైన సర్ ఫిరోజ్ ఖాను నూనుగారు సమగ్ర ఆలిఘరులో వుపన్యసిస్తూ చెప్పారు. ఇది నిజమేఅయినయడల కాంగ్రెసువారు కోరినరీతిగా బ్రిటను దొరతనమువారు బహిరంగముగా యెందుకు వాగ్దానముచేయగూడదో మేము తెలుసుకోజాలకుండా వున్నాము.

ఇతరపార్టీలను తృణీకరించుట

మే మిద్దరముకూడా కాంగ్రెసుసభ్యులము కాము. అనేకవిషయాలలో మాకున్ను కాంగ్రెసువారికిన్ని చాలా అధికమైన అభిప్రాయ భేదాలున్నాయి. బ్రిటను యిండియా దొరతనములవారు మొదటినుంచిన్ని యిప్పటివరకున్ను యితరపార్టీల నన్నిటిని పట్టులతో తృణీకరిస్తూనే వున్నారు. వారి పార్టీలను యెంతమాత్రమున్ను లెక్కచెయ్యలేదు. ఈ విషమస్థితి యేర్పడుటకు చాలా నెలలకు ముందుగానే దొరతనమువారు తమ పొరబాటులను సవరించుకొనుటకు చాలా శ్యవధియుండగానే యీ పార్టీలవారందరున్ను కలసి దొరతనమువారికి సరియైన సలహానిచ్చారు. వారి సలహాను హంతతో దొరతనమువారు తృణీకరిస్తూనే వున్నారు. అందువల్ల యీ పార్టీలకు దేశంలో బలము పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పటివరకున్ను యీ పార్టీలను తృణీకరిస్తూవున్న అమెరికగార్లున్ను యిండియాలోని ప్రభుత్వోద్యోగులున్ను యిప్పుడీ పార్టీలను గురించిముచ్చటించుటలో సరసత్వమేమీన్ని లేదని మేము చెప్పక తప్పదు.

బొంబయి సమావేశం నిర్ణయాలు

1942 మార్చిలో బొంబాయిలో ఏ పార్టీతోను కూడా సంబంధంలేని నాయకుల సభ జరిగింది. ఈసభవారప్పటినుంచి యీ రీతిగా దొరతనమువారికి సలహా చెబుతూనే వున్నారు.

"జాతీయప్రభుత్వము నేర్పరచవలెనని దొరతనంవారు కాంగ్రెసు ముస్లింలీగు, హిందూమహాసభ యీ మూడు పార్టీల నాయకులను కోరవలెను. ఇండియాలో ప్రాముఖ్యతగల పార్టీలు యివి మూడే. ఈ మూడుపార్టీలవారున్ను యిందుకు అంగీకరించకపోయినయడల యితర పార్టీల వారినిగాని అధికసంఖ్యాకులైన ప్రజల విశ్వాసమునకున్ను, మన్ననకున్ను పాత్రులైన ప్రముఖులను గాని జాతీయ ప్రభుత్వము నేర్పరచవలెనని దొరతనమువారు కోరవలెను, ఈరీతిగా మాసభవారు బొంబాయిలోను, పూనాలోను, ఢిల్లీలోను కూడా తీర్మానములను చేసి వాటిని బ్రిటనుదొరతనమువారికి తెలియజేశారు. యుద్ధము ముగిసేవరకూ జాతీయప్రభుత్వము బ్రిటనుదొరతనములకే బాధ్యముగా వుండవలెనని కూడా మాసభవారు సూచించారు. అందుకు కాంగ్రెసువా రంగీకరించరని మాసభవారికి తెలిసివున్నప్పటికిన్ని మాసభవా రీలాను సూచించారు. దొరతనమువారు వెంటనే మాసభవారి ప్రకారము చేసియుండిన యడల యిటువంటి విషమస్థితి దేశంలో కలిగివుండేది కాదనే మేము నమ్ముతున్నాము.

అన్ని పార్టీలవారున్ను జాతీయ ప్రభుత్వమునే కోరుతున్నారు

ఇప్పుడుఇండియాలో కాంగ్రెసుపార్టీవారు తప్పతక్కిన అన్ని పార్టీలవారున్ను కూడా యీ రీతిగా కోరుచున్నారు. "ఇండియా స్వతంత్రదేశమని బ్రిటను దొరతనమువారు వెంటనే యిప్పుడే ప్రకటించవలెను. ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వ మేర్పడవలెను. జపానుదేశమువారు యిండియాను వశపరచుకొనుటకు వీలులేకుండా చేయుటకుగాను దేశరక్షణమునకు కావలసిన యేర్పాటులన్నిటినీ చేయుటకు జాతీయప్రభుత్వమునకు స్వాతంత్ర్యముండవలెను. ఇండియాదేశముయొక్క మేలుకొరకు దేశరక్షణ యేర్పాటులను చేయుట్టకు బ్రిటిషు దొరతనమువారికి కొన్ని ప్రత్యేకాధికారములు వుండవలెను."

(3-వ పేజీ చూడుడు)

పత్రికలపై నియమాలు

(*)

సాముదాయిక జరిమానాలు - మహమ్మదీయులు

కాల్పులలో మరణించినవారి సంఖ్య వివరాలు

భారతశాసనసభలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16.—

భారతశాసనసభలో కే. సి. నియోగిగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోం మెంబరు ఈ క్రిందివిధముగా వెప్పెను:—

హిందుస్థాన్ టైమ్సుకు పంపబడిన వార్తలలో సైనికులయెడల ప్రతికూలభావము కలిగించువిషయము లుండుటచేతను, ఈ విషయములు నిజమా, కావా అని విలేఖరులుగాని, సదరు పత్రికా సంపాదకులుగాని కనుగొన బ్రయత్నింపక పోవుటచేతను ఢిల్లీ హిందూస్థాన్ టైమ్సు విలేఖరుల రిస్ట్రేమను, డిప్యుటీ కమిషనరుచే రద్దుచేయబడెను. ఇండియా ప్రభుత్వమువారు డెప్యుటీ కమిషనరు చర్యను సంపూర్ణముగా సంగీకరించిరి. యీ ఆరోపణలు అసత్యములని తరువాత జరిగిన విచారణవలన స్పష్టమయ్యెను.

పత్రికలో ప్రచురింపబడిన వార్తల నాధారము చేసికొని కే. సి. నియోగిగారు చాల అనుబంధప్రశ్నలు వేసిరి. నిద్రపోవుచుండగా తనకు తుపాకి గుండు తగిలెనని ఒకానొకడు గావించిన ఆరోపణము విషయమైగూడ నియోగిగారు ప్రస్తావించిరి.

తన యింటిలోనికి ప్రవేశించుచుండగా తనకు గుండుదెబ్బ తగిలెనని ఆ పురుషుడే పోలీసులకు వాంగ్మూలమొసగెనని సర్ తేజబహాదూరుగారు ప్రత్యుత్తర మొసంగిరి. తక్కిన ఆరోపణలుగూడ బుజువుకాలేదని ఆయన వెప్పెను.

ఢిల్లీ ప్రెస్సు ఆసోసియేషను విజ్ఞాపనము

వార్తలను పరిశీలించు ప్రభుత్వాధికారులు పత్రికా విలేఖరులపై విధించుచున్న నియమములకు అసమ్మతి తెలుపుచు న్యూఢిల్లీ ప్రెస్ ఆసోసియేషనువారు రాజప్రతినిధికి పంపవలయునని చేసిన విజ్ఞాపనము విషయమై నియోగిగారు ప్రశ్నలువేసిరి. వార్తలను పరిశీలించు అధికారు లెవ్వరని నియోగిగారడిగిరి.

హోంమెంబరు:—ఈదేశమునుండి విదేశ వార్తలను ఈదేశములోనికి ప్రవేశించువార్తలను సైనికాధికారులు పరిశీలించుచుందురు. భారతదేశములో మాత్రము ప్రచురింపనుద్దేశించు వార్తలను సామాన్యముగా అధికారులు పరిశీలించుట లేదు. ఇటీవల అ. భా. పత్రికా సంపాదకుల సభవారితో జరిగిన ఒడంబడికనుసరించి, ప్రస్తుత కాంగ్రెసు అల్లరులకు సంబంధించిన వార్తలను ఢిల్లీ పత్రికలలో ప్రచురించుటకు పూర్వము పరిశీలనార్థము పంపవలెనని ఢిల్లీ ప్రెస్ కమిషనరు ఉత్తరువులు గావించెను. అవసరమగు నోర్పాటులు జరుగగానే పత్రికాప్రతినిధుల సహాయముతో ఈ పరిశీలనము జరుగును.

(4-వ పేజి చూడుడు)

వీలు లేదు

(*)

ముఖర్జీకి రాజప్రతినిధి ప్రత్యుత్తరం

గాంధితో సంప్రదింప అనుమతి నిరాకరణము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:—

హిందూమహాసభ ఉపదంఘంవారు నిర్బంధంలోఉన్న గాంధిమహాత్మునితోను, కాంగ్రెసు నాయకులతోను రాజకీయ పరిస్థితిని గురించి చర్చించుట కంగీకరించవలెనని వ్రాసిన లేఖకు వైస్రాయిగారు ప్రత్యుత్తరమిస్తూ ఆ కోరికను తిరస్కరించినటుల తెలియుచున్నదని. అసోసియేటెడు ప్రెసు వార్త తెలుపుచున్నది.

మా ప్రత్యేకవిలేఖరి వ్రాస్తూ అనుకూలమైన ప్రత్యుత్తరం వైస్రాయి యిస్తాడను కోటానికి అవకాశంలేదని అసెంబ్లీ లాబీ సంభాషణలవల్ల తెలుస్తున్నదని నిన్న, గాంధిజీతోను, నాయకులతోను సంప్రతించటంవల్ల ప్రయోజన మేమిన్నీ ఉండదని ప్రభుత్వంవారి తలంపుగా ఉన్నట్లున్ను తెలియజేయుచున్నాడు.

డా॥ ముఖర్జీ రాజీనామా మాట అసత్యం

కలకత్తా, సెప్టెంబరు 16:—

అ. భా. హిందూమహాసభ అధ్యక్షులుగా పనిచేస్తున్న డా॥ శ్యాంప్రసాదముఖర్జీగారు యీ ఉదయ మిక్కడికి ఢిల్లీనుంచి వచ్చిరి. ఆయన ప్రస్తుత రాజకీయపరిస్థితిని గురించి రాయబారాలు జరపటానికి ఆటంకం ఏమీ లేకుండా ఉండటంకోసం బెంగాలు మంత్రిపదవికి రాజీనామా నిస్తాడని బయలుదేరిన వార్తలో యేమాత్రం నిజంలేదని అసోసియేటెడు ప్రెసుకు తెలిసినది.

సర్ ఆర్చిబాల్డు వావెలు సేనాని

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:—

భారత ప్రధానసేనాని జెనరలు సర్ ఆర్చిబాల్డు వావెలు విమానములో బోయి వాయవ్య సరిహద్దు దక్షిణ భాగంలోను, తూర్పు బెంగాలులోను గల రక్షణసేనల విధానమును తనిఖీచేసి ఢిల్లీ తిరిగివచ్చిరి. బిటగాంగు గూడా వెళ్లి వచ్చిరి.

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1955 సం॥ 3% ఋణములు

మద్రాసు ప్రభుత్వము రు. 125 లక్షలు-జారీచేయు వెల రు. 97/8% చొప్పున
బొంబాయి ప్రభుత్వము రు. 350 లక్షలు-జారీచేయు వెల రు. 98/8% ,,
పంజాబు ప్రభుత్వము రు. 250 లక్షలు-జారీచేయు వెల రు. 97/–% ,,
మధ్యపరగణాలు,
బీరార్ ప్రభుత్వము రు. 50 లక్షలు-జారీచేయు వెల రు 97–/% ,,

ప్రతి ఋణమునకును ది 18-9-1942 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 18-9-42 శుక్రవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. ఆదినము నందెప్పుడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగాని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు **ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము)** నుండి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణమునకుగాని దరఖాస్తులు ఆరాష్ట్రమునందలి ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణమొత్తములకు మించివచ్చునో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

మరా:— ఋణమొత్తమును మించి చందాలు వచ్చునందర్భమున రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదార్లకు వారి క్యాష్ విషుడ్లకు ఇదేవిలువకుగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందావేయబడనుండిన ఇతరఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొనవలసి కావలసివ్వబడును. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతోనే ఈ స్పెషల్ ఆప్షన్ ఫారంను కూడా పూర్తిచేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, అప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము (ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

ఆంధ్రపేపర్ మిల్స్ కం., లిమిటెడ్,

రాజమండ్రి.

ఏజంట్లు:

మెసర్సు. ఖైయిటాన్ ఆప్టె అండ్ కంపెనీ.,

బొంబాయి 2.

వారి క్రొత్త మేనేజిమెంటుక్రింద
తిరిగి పని ప్రారంభింప బడినది

31—8—'42 నుండి

కాగితము తయారు చేయబడుచున్నది

ఆంధ్రపేపర్ మిల్సు కంపెనీ., లిమిటెడ్., రాజమండ్రి.

WANTED

WANTED 250 CANDIDATES FOR Railway Services as Station Masters, Guards, Signallers, Ticket-collectors. Free quarter. Railway fare paid. Scholarship Rs. 80. Apply with 0-1-6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryagunj, Delhi.

కావలెను

ఆర్. యం. పి. ల ఉద్యోగాలకు

యోగ్యతలుగల యల్. యం. పి. ల వద్దనుంచి ది 30-9-42 తేదీవరకు దరఖాస్తులు కావాలి. సంవత్సరమునకు మామూలుగా రూ 500 లు సబ్సిడీ యివ్వబడును. దరఖాస్తులు పంపుకొనే అడ్రెసు:-ప్రెసిడెంటు, బిల్లాబోర్డు, విశాఖపట్టణం.

టెండరు నోటీసు

కడపజిల్లాబోర్డులో కడప నేల్పుల

రోడ్డు 44/5 మైలునుండి 47/8 వ మైలు వరకు (కర్లీఘాటు) రిపేర్ల పనులకుగాను 24-9-42 తేది సాయంత్రము 3 గంటల లోపుగా టెండర్లు దాఖలుచేయవలయును టెండరుఫారములు ఇంజనీరింగు ఆఫీసులలో ఇవ్వబడును. ఎస్టిమేటువగైరాలు జిల్లాబోర్డు ఇంజినీయరుగారి ఆఫీసులోగాని, లోకల్ ఫండు ఆసిస్టెంటు యింజనీయరుగారి ఆఫీసులోగాని లేక లోకల్ ఫండు ఓవర్సీయర్ ఆఫీసులోగాని చూడవచ్చును.

జిల్లాబోర్డు ఇంజినీయర్,
(ఇంచార్జి) కడప.

నోటీసులు

మదనపల్లి డి॥ ము। కోర్టులో
S. C. 149 of 42

వాది:—పైలా అబ్దుల్ రహిమాన్ సాహెబ్.

ప్రతివాది:—కరపల లక్ష్మణరెడ్డి.

వాది ప్రతివాదినుండి రు. 83/- రాబట్టుకొనుటకు పైదావా తెచ్చియున్నాడు. 1-10-42 తేదికి వాయిదా వేయబడియున్నది. నీ కేదైనా ఆక్షేపణ యున్నయెడల ఆ తేదినాడు కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనంటే నీపరోక్షమందు తీర్మానించబడును.

మదనపల్లి 15-10-42 } (సం) పి. లక్ష్మీపతి, బి.ఏ.బి.ఎల్; వాది అడ్వకేటు.

పెనుకొండ డి॥ ము॥ కోర్టు
O. P. 25/42

అర్జీదారు:-బండారు నారెప్ప, వెంకటగారి పల్లి.

రైటు బండారు వెంకటాద్రికి P. W. D వారి నుండి, బుక్కపట్టణము చెఱువు 2-వ తూము రిపేరి బాబతు రావలసిన రు. 152 లక్ష వార్సు సర్టిఫికేటుకుగాను అర్జీ దాఖలు చేసుకొన్నాడు. ఎవరైన ఆక్షేపణ యుండిన 1-10-1942 న తేదీ పగలు 11 గంటలకు కోర్టులో దాఖలు చేసుకొనవచ్చును.

డి. శ్రీరాములు,
అర్జీదారు వకీలు.

ప్రకటనలు

దృంగవరపుకోట తాలూకా లకవరపుకోటగ్రామంలో ఉన్న శ్రీసీతారామాంజనేయ రైసుమిల్లు లిమిటెడ్ వారి తాలూకు సెల్లరు, డిక్కాటి కేటరు పిండిమిల్లు సహితము మిల్లు 1942 అక్టోబరు లగాయతు మూడు సం॥వరకు అద్దెకు యిచ్చుటకు 28-9-42 తేదిని మిల్లు కాంపౌండులో 10 గం॥లకు వేలంపాట జరుగును. నిబంధనలు మిల్లుదగ్గర తెలుపబడును.

లకవరపుకోట 14-9-42 } వేలూరి భగవాన్లు, మేనేజరు.

అనంతపురంజిల్లా తాడిపర్తి తా॥

చుక్కలూరుగ్రామం చింతలపల్లి రంగారెడ్డిభార్య వెంకటమ్మ సర్వులకు తెలియచేయడమేమనగా:— నా పెనిమిటి అనురంగారెడ్డి సుమారు 10 నెలలక్రిందట గతించినాడు. అతని యొక్క స్థిరచరాస్తులు నాకున్న నాభర్త అవిభక్తతమ్ముడను అశ్వత్థరెడ్డికిని చెందియుండున్నవి. ఇతరుల కెవ్వరికిగాని సంబంధములేదు. నా మామగారగు రామయ్య చాలాకాలముక్రిందటనే భాగము పంచుకొని వేరేగ్రామములో తన రెండవ భార్య కొమారులతో కాపురము వుంటూనున్నాడు. సదరు అశ్వత్థరెడ్డియు, అతని తండ్రి (నా మామగారగు రామయ్య)యును చేరి మాయొక్క అవిభక్తపుఆస్థులను అన్యాక్రాంతము చేయుచున్నారనియు, నాకు అపకారము చేయవలెనను దురుద్దేశ్యముతో నామకార్థముగా పత్రములు, ప్రాంసరీలు వగైరాలు వ్రాసి యిచ్చుచున్నారనియు నాకు తెలియవచ్చుచున్నది. అట్లు వ్రాసి యిచ్చిన వాటికి నేనుగాని నా ఆస్తిగాని బాధ్యులుగాదు. నాభర్త యేలాటి అప్పులు కూడా చేసియుండలేదు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద శు॥ అష్టమి

1942 సం॥ సెప్టెంబరు 18 శుక్రవారం

శు॥ అ ప 8-59 మూ రా 7-25 వర్జ్యం సా 5-54 మొ 7-23 కు.

శు॥ నవమి సెప్టెంబరు 19 శనివారం

శు॥ న ఉ 6-32 దశమి తె 4-7 పు॥ సా సా 5-43 వర్జ్యం రా 1-14 మొ 2-44 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 17 తేది గురువారము

బియ్యము ఎగుమతులు

సింహళమునకు కావలసిన బియ్యమును చెన్నరాష్ట్రమునుండి ఎగుమతి చేయుటకు ప్రభుత్వమువారనుమతించినటులను, సింహళ ప్రభుత్వాధికారు లిపుడు ఆంధ్రప్రాంతముల కరుదెంచి బియ్యము కొనుచున్నటులను వేరొకచో ప్రకటింపబడిన వార్తలవల్ల దెలియనగును. ఇది ప్రజలలో తీవ్రమగు అలజడిని గల్గించుట నిశ్చయము. వ్యవహారపరిస్థితులు శాంతిప్రదముగ నున్న రోజులలోనే చెన్నరాష్ట్రము, స్థానికమగు బియ్యపు సప్లయిలు చాలక సుమారు 7 లక్షల టన్నుల బియ్యమును బర్మా, సయాము, ఇండో-చైనా మున్నగు దేశములనుండి దిగుమతిచేసుకొనుచుండెను. యుద్ధపరిస్థితులచే నేడు ఆదిగుమతులు ఆగిపోయి ప్రజలు పూర్తిగ స్థానికమగు పంట సప్లైల మీదనే ఆధారపడవలసి వచ్చినది. ఆ లోటును భర్తీచేసుకొనుటకు ఈ వత్సరము వరిసాగువిస్తీర్ణమును హెచ్చించుటకు ప్రభుత్వమువారు రైతుల ప్రోత్సహించిరి. కాని, దానివలన పంటలు ఎంతవరకు హెచ్చునో ఇంకను తెలియదు. ఒకవేళ పంటలు హెచ్చినను గూడ అవి 1943-వ సంవత్సరమునకు అందుకొన గలవే గాని, ప్రస్తుతమున కేమాత్రము నుపయోగింపవు. మదరాసు ప్రభుత్వమువారికి నెల 4 వ తేదీన కావించిన ప్రకటనయందు "ఈ రాష్ట్రము నందిపుడుబియ్యము, జొన్నలు, సప్పలు, చక్కెర, గోదుమలు మొదలగు అవసరమగు వస్తువులు తక్కువగనున్న"వని స్పష్టముగ వెల్లడించిరి అట్టిచో, ఇపుడున్న స్వల్పమగు సప్లయిలనుండి కొంత భాగమును సింహళమునకు ఎగుమతి చేయుటకు ప్రభుత్వమువారెటుల అనుమతి నిచ్చిరో ఆశ్చర్యముగనున్నది.

సప్లయిలు తగ్గిన కొలది యీ దేశమున బియ్యపు ధరలు హెచ్చును. ఇప్పటికే గ్రామాదులయందు గూడ బియ్యము రూపాయికి నాల్గు అయిదు శేర్లకంటె ఎక్కువ విక్రయించుట లేదు. అంత ధరలు పెట్టి కొనుట సామాన్య కుటుంబములకే దుర్భరముగ నున్నది. అట్టిచో పట్టణములయందును, పల్లెటూళ్లయందును గల కోట్ల కొలది ప్రాటకజనము స్థితి యెంత దుస్సహముగ నున్నదో తెలియని వారుండరు. వీరిలో చాలభాగము సకురోజుకు ఒకపూట యైనను తిండి లభింపక అల్లాడుచున్నారు. పరిస్థితు లింకను క్లిష్టమగునో, శాంతికి గూడ భంగము గలుగవచ్చునని ప్రజలు భయపడుచున్నారు. ఇట్టిపరిస్థితులలో, దేశమున లభించు ఆహారపదార్థముల నన్నిటిని జాగ్రతగ సమీకరించి ప్రజలకు అందుబాటునందుంచుట ప్రభుత్వమువారి విధి. అటులచేయుటలేదు సరిగదా! వున్న సప్లయిల గూడ విదేశములకు ఎగుమతి చేయ నిచ్చుట కంటె విపరీత ముండదు.

మెడగాస్కర్

మెడగాస్కర్ దీవియందలి ఫ్రెంచి గవర్నరు యుద్ధమును విరమించి, బ్రిటిషు సేనాని వద్దకు రాయబారి నంపుటవలన, ఉభయపక్షములకును అనవరమగు రక్తపాతము తప్పినది. బ్రిటిషు నౌకాదళ మాదీవిపై దండయాత్ర సాగించినపుడు, దానిని శాశ్వతముగ తమ స్వాధీన మొనర్చుకొనవలెనను భావమెవరికిని లేదు. సంగ్రామానంతరము దానిని తిరిగి ఫ్రాన్సునకిచ్చివేసెద మనియు, శత్రువులు - అందు ముఖ్యముగ జపాను-ఈ దీవి నాక్రమించి ఉపయోగించుకొనకుండజేయుటయే తమ యుద్దేశమనియు బ్రిటిషు ప్రభుత్వమువారిదివరకు ప్రకటించియుండిరి. మెడగాస్కర్, దక్షిణాఫ్రికా మీదుగా ఇండియా, పర్షియా దేశములకు గల సముద్రరహదారిల మీద నున్నది. శత్రువులు ముందుగ నీ దీవిని ఆక్రమించుకొనుచో, ఈ రహదారుల నడ్డగింపగల్గుటయె గాక, దక్షిణాఫ్రికా పట్టణములపైన విమానదాడుల సాగింపవచ్చును. అవసరమని భావించుచో, మెడగాస్కరునకును ఆఫ్రికాతీరమునకును మధ్యనున్న 240 మైళ్ల వెడల్పు గల సముద్రపుపాయను దాటి దక్షిణాఫ్రికాతీరమున సేనలదింపుట కొనుట గూర వారికి కష్టము గాదు. ఈ భయములు నిరాధారమైనవి గావనుటకు, జపానుజలాంతర్గాములును, విమానములును కొన్ని నెలలక్రింద మెడగాస్కరు నందు బ్రిటిషుసేన, లాక్రమించుకొనిన రేవులపై జరిపిన దాడులే నిదర్శనము.

మెడగాస్కరునందలి ప్రధానమగు ఉత్తరరేవులనుస్వాధీన మొనర్చుకొనుచో చాలు నని బ్రిటిషు అధికారులు అపుడు తలంచిరి. కాని, ఆ దీవియందితర ప్రాంతములలో శత్రులు స్థావరముల నేర్పరుచుకొన గల్గినయెడల ఆ రేవులకుగూడ అపాయము గల్గింపవచ్చును. అందుచే మిగతాప్రాంతములను గూడ తమ ఆచూకీలోనికి దెచ్చుకొనుట అవసరమైనది. అందుకుగాను, బ్రిటిషు అధికారు లిపుడీదాడిని సాగింపవలసివచ్చెను. మెడగాస్కరివిధముగ బ్రిటిషుస్వాధీన మగుచో ప్రాచ్యదేశములకు సముద్ర రహదారీలనుగరించి మిత్రరాజ్యములు భయము దక్కియుండవచ్చును. దక్షిణాఫ్రికాకుగూడ సముద్రమార్గమున ప్రమాదము అరికట్టబడును.

'కిస్కా'మీద మిత్రదాడి

శత్రువుకు విశేషనష్టం

హోనలూలు, సెప్టెంబరు 17:— అలూషియన్ దీవులలోని 'కిస్కా' గత మంగళవారంనాడు మిత్రులవిమానదాడులకు గురిఅయింది. జపాను నావలు రెండు ముంచివేయ బడినవి. జపానువారి విమానాలు ఆరు నేలకు కూల్చబడినవి. 500 మంది జపానుసైనికులు హతులైనారు. అచే అల్యూషియన్ యుద్ధంలో 8 జపాను నావలు ముంచివేయబడినవి, లేదా చెడగొట్టబడినవి. ఆరు విమానాలు ధ్వంసంచేయబడినవి. సముద్రతీరమందలి యుద్ధనిర్మాణాలు పాడుచేయబడినవి.

అసెంబ్లీ ఆర్థికస్థాయిసంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— భారత శాసనసభ ఆర్థిక స్థాయిసంఘ సమావేశం సెప్టెంబరు 19 న జరుగును. ఆర్థిక సభ్యుడు సర్ జేమ్స్ గ్రెయిగ్ గారు అధ్యక్షత వహింతురు. (అ. ప్రె.)

స్టాలినుగ్రాడు పడమర విపరీతమగు జర్మనుసేన

నగర ఉత్తర సరిహద్దులో పోరాటము

కాకసస్‌రంగంలో గ్రాజ్నీమార్గమున రష్యనున వెనుబాటు

మాస్కో, సెప్టెంబరు 16:—

స్టాలిన్గ్రాడు నగరము ఎదుట, సూటిగా పడమరగా జర్మనులు అపరిమితమగు సైన్యమును కొన్ని వందల టాంకులను కొనితెచ్చిరి.

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, సెప్టెంబరు 16:— స్టాలిన్గ్రాడు నగరమునకు పడమర విపరీతపరిస్థితి ఏర్పడినదని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"నిన్నటికన్న నేడు అపాయము హెచ్చినది. రష్యనులకు వత్తిడి దుర్భరముగా నున్నది. జర్మనులు విధి విరామములేకుండ ఇచ్చటికి సప్లయిలు తీసికొనివచ్చుచున్నారు. వందలకొలది టాంకులు కొన్నివేల సైన్యము ఇచ్చట రష్యనులతో పోరుచున్నవి.

శత్రువు చాలా విమానములనిచ్చటకు తెచ్చుకొనెను. రష్యనులకు విమానములు చాలా తక్కువగా నున్నవి. వారిఫిరంగు లధికశక్తివంతము లగుటబట్టి విమానములు కొద్దిగాఉన్నను వారు పోరు సాగింప గలుగుచున్నారు.

శత్రు పురోగమనవేగము తగ్గెను

నిన్న రోజు రోజంతయు విడుపులేకుండ యుద్ధముచేసియు జర్మనులు 400 గజముల కంటె ముందుకు రాజాలకపోవుట రష్యనుసేనల శౌర్యమునకు గొప్పనిదర్శనము. రోజుకు 400 గజములకన్న ఎక్కువ ముందుకురానిచో స్టాలిన్గ్రాడును పట్టుకొనుటకు చాలాకాలము పట్టును.

కొన్నివందల టాంకుల సహాయముతో శత్రువు రష్యనుపైనికపంక్తులలో జొరబడెను గాని రష్యను సేనలు కూడదీసుకొని విజృంభించి యథాస్థానమునకు శత్రువును వెనుకకు తరిమివేసెను. కాని అంతటితో విడువు చెందక శత్రువు తనసేనలను క్రొత్త వ్యూహముగా అమర్చి మరల ముందుకు పంపెను. కందకములలో నుండి రష్యనులు ఫిరంగిగుండ్లు వ్రేల్చి 40 టాంకులను వెయ్యిమంది జర్మనులను తుదముట్టించిరి. ఇంకొకచోట చాలా శత్రుటాంకులు చదును చేయబడినవి.

రష్యనురేడియో ప్రకటన

కొన్నిచోట్ల జర్మనులు తమసేనలలో సందు చేసికొనిరి గాని చివరకు తరిమివేయబడిరని రష్యను రేడియో ప్రకటించినది. కొలదిమంది జర్మనులు చాలా దూరము చొచ్చుకొని పోగలిగిరి గాని వారిలో చాలామంది అచ్చటనే హతులగుటవల్ల వెనుకకు తిరిగిరాలేదు.

రష్యనులు నిబ్బరముగా పోరుచున్నారు గాని నిరంతర శత్రు విమాన దాడులవల్లను శత్రు టాంకులవల్లను అపరిమిత కష్టములకు లోనగుచున్నారు. వారును మానవమాత్రులే గనుక ఎంతకాలము ఈ బాధలను సహించి వెనుకకు తగ్గకుండ ఉండగలరో చెప్పుటకు వీలుపడదు.

శత్రువు ఇచ్చట చాలా సన్నని స్థలమును చూచి, అచ్చటనే యుద్ధము సాగించుచున్నాడు. 35 శత్రువిమానము లొక్కరోజులో కూల్చబడినవి.

దక్షిణమున

స్టాలిన్గ్రాడుకు పడమర స్థితిగతు లీరీతిగా నుండగా, స్టాలిన్గ్రాడుకు దక్షిణమునను భీకరయుద్ధము జరుగుచున్నది. యిచ్చట గొప్ప విమానబల టాంకుబల సహాయముతో విరోధిసేన రష్యను సేనలలో దూరెను గాని రష్యనులు నానాముఖములనుండి దాడి గావించి విరోధికాల్బలమును వారి టాంకుదళమునుండి వేర్పరచి విడివిడిగా చెండింటిని హతముచేసిరి.

ఉత్తరసరిహద్దులో పోరాటం

స్టాలిన్గ్రాడునగరముయొక్క పశ్చిమోత్తరసరిహద్దులో పోరు ఘోరముగానున్నట్లు రష్యనుప్రకటన తెలుపుచున్నది.

జర్మనుల ఇబ్బంది

జర్మనులు ప్రతిఇంటినుండి పూదరపెట్టి రష్యనులను వెడలగొట్టవలసివచ్చుచున్నది. రష్యనుపైనికులు ప్రతిఇంటిని కోటవలె ఉపయోగించుచున్నారు. ఈపరకే అపరిమిత నష్టమునకు లోనైన జర్మనులను రష్యనులు నిలిపివేసెదరు. లేదా చాలాకాలమువరకు పడిపోకుండ నగరమును సంరక్షించెదరు.

కాకసను రంగం

కాకసను పడమటిభాగమున నవరాసిస్కునుండి దక్షిణమునకుపచ్చి శత్రుసేనలు యుద్ధము ప్రారంభించెను. ఇచ్చట ఒక శత్రుపటాలము నాశనమైనది. రష్యనులు కాకాదళసైనికులు ప్రశంసనీయముగా పోరుచున్నారు.

గ్రాజ్నీమార్గము

కాకసను తూర్పుభాగమున మజ్దాక్ ప్రదేశములో గ్రాజ్నీ పెట్రోలు గనులవంకకు పోవుమార్గమున టెరెకునదిదాటి నదియొక్క దక్షిణతీరమునకు కొన్ని పందల జర్మను టాంకుశకటములు 3 జర్మను కాల్బలదళములవచ్చుటవల్ల రష్యనులకు కష్టస్థితి కలిగినది. టెరెక్ నది దక్షిణతీరమున, గ్రాజ్నీమీదుగా కాస్పియను సముద్రతీరమున నున్న మఖాచ్‌కలవరకుపోవు రయిలుమార్గమును రష్యనులు జాగ్రత్తగా సంరక్షించుచున్నారు. గ్రాజ్నీ పెట్రోలు గనులవరకు రాకుండ శత్రువుకు విశేషనిరోధము కలుగుచున్నది.

టెరెక్ ఉత్తరతీరముమీదుగా కాస్పియను సముద్రమువద్దనున్న కిజ్లియారువరకు పోకుండ శత్రువును రష్యనులు రెండు గ్రామములవద్ద అడ్డుపెట్టిరి.

టిఫ్లిసు వంకకు పోవుటకు శత్రుప్రయత్నం

శత్రువు మజ్దాక్ ప్రదేశమునుండి తూర్పుగా గ్రాజ్నీకి పోవుటకు వీలున్నప్పే, దక్షిణముగా పోయినచో, కాకసను దక్షిణభాగములోని టిఫ్లిసు చేరుకొనుటకు వీలుండును.

కాబట్టి మజ్దాకు ప్రదేశంలో రష్యనులు గ్రాజ్నీ మార్గమును టిఫ్లిసు మార్గమునుకూడా సంరక్షించుచున్నారు. ఇచ్చట కాకసను పర్వతములలో మంచుకురియుట ప్రారంభించినది. కనుక శత్రువు అష్టకష్టములకు లోనుకాకతప్పదు.

పైగా, శత్రువుకు దుర్గమములుగా నుండుటకై రష్యను లిచ్చటి నదుల లోతును ఎక్కువచేసిరి.

ఇతరరంగములు

మాస్కో రంగంలో శత్రువు - సలిపిన తిరుగుదాడులు నిరర్థకమైనవి. రోజురోజంతయు పోరియు ఏమియు చేయజాలకపోయెను. వందలకొలది సైనికులను మాత్రము పోగొట్టుకొనెను.

లెనిన్గ్రాడు రంగంలో సిన్యావినో ప్రదేశంలో కొన్ని కోటలను రష్యనులు వశపరచుకొనిరి.

వరోనెజ్ రంగంలో వరోనెజ్‌కు దక్షిణమున క్రొత్త రష్యనుసేనలు డాన్ నదిపశ్చిమతీరమును చేరుకొని పురోగమనము సాగించుచున్నవి. పశ్చిమతీరమునుండి రష్యనులను వెడలగొట్టు శత్రుప్రయత్నము సార్థకముకాలేదు. కాని ఇచ్చటికి క్రొత్త శత్రు సైనికడివిజనులు, అనేకవిమానములతో సహా వచ్చినది. యుద్ధములో వెన్నిచ్చినందుకుగాను కొందరు హంగేరియను సైనికాధికారులను జర్మను సైనికాధికారులు కాల్చివేసిరి.

ఒక స్వతంత్ర ఫ్రెంచివిమానదళము రష్యా చేరినది.

'యార్కటౌను' మునిగిపోయింది

వాషింగటను, సెప్టెంబరు 16:— మిడ్‌వే యుద్ధములోనూ, తదనంతరమునూ శత్రుసైన్యయొక్క ఘటితముగా జూన్ 7 వ తేదిన యునైటెడు స్టేట్సు ప్రభుత్వమువారి 'యార్కటౌను' అనే విమానవాహకనౌక మునిగిపోయిందని వాషింగటనునుంచి నావికాశాఖవారు సాధికార వార్తను ప్రకటించారు.

చెన్నరాష్ట్ర పరిస్థితి

అల్లూరు పోలీసుస్టేషను తగులబెట్టిరి

మద్రాసు, సెప్టెంబరు 17:— నేడు మద్రాసు ప్రభుత్వం వారిట్లు ప్రకటించుచున్నారు:—

నెల్లూరుజిల్లాలో అల్లూరు అనే గ్రామమందు పోలీసుస్టేషను 16 వ తేదీ రాత్రి కాల్చివేయబడినది. చాలానష్టం కలిగింది.

కలకత్తా మెయిలు

మద్రాసు, సెప్టెంబరు 17:— నేడు కలకత్తామెయిలు మూడు గంటలు ఆలస్యముగా వచ్చినది.

గుడాల్‌కనార్‌లో గొప్పయుద్ధం

జపానుసేనలు ద్వీపంలో ప్రవేశించినవి

శత్రువు పోర్టుమార్స్‌బీకి చేర బారుతున్నాడు

వాషింగ్టన్, సెప్టెంబరు 16:— జపానువారి ఆధీనంలో వుంటూవచ్చిన సోలమన్ దీవులలోని గుడాల్‌కనార్ ప్రాంతాన్ని మిత్రరాజ్యాలవా రీమధ్యనే స్వాధీనపరచుకొన్నారు. ఈ ద్వీపాన్ని తిరిగి జపానువారు తమవశం చేసుకోవాలని శతధా ప్రయత్నం చేస్తూ, ఈ ద్వీపంమీద తమ సేనలను చేరవేసుటలో నిలిగారు. కాని, యునైటెడ్ స్టేట్సు నౌకాపర్గం మాత్రం ఎడతెగని సాహసంతో జపాను సైన్యాలను అడ్డుతున్నది. గుడాల్‌కనార్ ప్రాంతంలో వుండే విమానాశ్రయం చాలా ముఖ్యమైంది. దీన్ని స్వాధీనపరుచుకోవాలని జపాను విశ్వప్రయత్నం చేసింది. యునైటెడ్ స్టేట్సు సైన్యాలు ఆదివారం రాత్రి హోరాహోరీ యుద్ధంచేసి జపానువారిని తరిమివేశాయి. విమానాశ్రయం మీద దాడి విఫలం అవటంతోటే, జపానువారు ఫైటరు, బాంబరు విమానాలతోనూ, యుద్ధనావలతోనూ గుక్కతిప్పకోనీకుండా యునైటెడ్ స్టేట్సువారి మీదబడి యుద్ధంచేశారు. ఈ విమాన యుద్ధాల్లో జపానువారు 18 విమానాలను కోల్పోయారు.

అమెరికనుల స్వాధీనంలో వున్న ఒక ప్రదేశాన్ని జపానువారు రాత్రిపూట వచ్చి ఆక్రమించగలిగారు. సెప్టెం 13, 14 తేదుల్లో జపానువారొక విమానాశ్రయాన్ని వశపరచుకోటానికి యత్నించారుగాని సాధ్యంకాలేదు. గుడాల్‌కనార్‌కు ఉత్తరంగానూ, వాయవ్యంగానూ జపాను ఆక్రమిత ప్రదేశాలమీద యు. స్టే. విమానాలు తిరుగుదాడులు చేసినవి కాని, జపానువారు కొత్త బలాన్ని సమకూర్చుకుంటూ వొత్తిడికలిగిస్తూనేవున్నారు.

శత్రువు పోర్టుమార్స్‌బీని సమీపిస్తున్నాడు

'జపానువారు పోర్టుమార్స్‌బీ వైపుకు మరికొంతదగ్గరగా వచ్చేశారు'అని జనరల్ మాక్ ఆర్థరు ప్రతినిధి బుధవారమునాడు చెప్పినట్టు లండన్‌నుంచివార్త. ఓవెన్ స్టాన్లీ ప్రదేశంలో నిన్నటికంటె విస్తారంగా పోరాటం సాగుతున్నది.

వివిధ ప్రదేశాల్లో విమానదాడుల వివరాలు

పసిఫిక్ నైరతిరంగంలో మిత్రరాజ్యాల వారి విమానయుద్ధాన్ని గురించి చేయబడిన ప్రకటనలో ఈ క్రింది విశేషాలున్నవి.

టెనింబర్ ద్వీపాలు: మిత్రుల మీడియం బాంబరు విమానాలు సోమలాకీవద్ద (టిమర్ న్యూగినీలమధ్య యమ్‌డెనా అనే ద్వీపానికి దక్షిణదిశలోవుండేచిన్న రేవుపట్టణంసొమ్లాకి) శత్రువులపై సామాను నాకమీద దాడిచేసినవి. శత్రువు విమానవిధ్వంసకఫిరంగులు పేల్చాడు. మన విమానాల్లో వొక్కటి మాత్రం తిరిగి రాలేదు.

బూనా: మిత్రుల మీడియం బాంబరులు సముద్రతీరాన శత్రునావలపైన దాడిచేసినవి కాని, ఫలితా లేమో తెలియలేదు. మన విమానాల కేమీ నష్టం వాటిల్ల లేదు.

రాబాల్: నౌకాశ్రయంలోవుండే శత్రు నావలపైన మన పెద్దబాంబరులు దాడి సలిపినవి. జపానీయుల 'జీరో' విమానాలు ఆటంకపరిచినవి. వారి విమానాల్లో ఒకదాన్ని మనవారు కిందికి పడగొట్టారు. ఒక పెద్ద శత్రునావ తనులబడిపోతున్నట్టు కనిపించింది. దట్టమైన మేఘాలవల్ల వివరాలు తెలియలేదు. మన విమానాలన్నీ భద్రంగా గూళ్లకు చేరుకున్నవి.

ఓవెను స్టాన్లీపై జపాను ఒత్తిడి

మోర్సబీ చేరు యత్నము

లండను, సెప్టెంబరు 17:— నేడు గురువారం వైరృతి పసిఫికు ప్రధాన స్థానమునుండి చేసిన ప్రకటనలో ఓవెను స్టాన్లీ ప్రదేశముమీద శత్రువు ఒత్తిడి యెక్కువగా నున్నట్లును యుద్ధం తీవ్రంగా జరుగుచున్నట్లును గలదు. జపానువారు యిక్కడనుండి ముఖ్యమైన మోర్సబీరేవు చేరుటకుగాను దారి చేసుకొనుటకై పోరుచున్నారు. బూనా న్యూగినీ వాయవ్యతీరాననున్నది. ఆదీవిలో జపానుకు అది ప్రధానస్థావరంగా ఉంది. మిత్రమండలి విమానాలు దానిపై బాంబులను వేసెను. న్యూబ్రిటనుతూర్పుకొనను రాబాలు ఉన్నది. రాత్రి మిత్రమండలివిమానాలు అచ్చటచ్చట నిచట బాంబులను వేసెను. బూకాన్యూబ్రిటనుకు తూర్పుగాను భూగోళపిల్లాకు ఉత్తరంగాను ఉన్న చిన్నదీవి. ఇక్కడగూడా మనబాంబర్లు దాడి సలిపి మంటలులేపెను.

మడగాస్కరు

యుద్ధవిరామమునకు రాయబారములు

ఫ్రెంచివారు బ్రిటిష్‌సేనానివద్దకు ప్రతినిధులను పంపిరి

లండను, సెప్టెంబరు 16:— మడగాస్కరులో యుద్ధమును విరమించు ఉద్దేశ్యమును తెలియపరచుచు ఎట్టి షరతులపై బ్రిటిషువారు యుద్ధము విరమింపనిచ్చుగింపుతో తెలిసికొనుటకై అచ్చటి ఫ్రెంచి గవర్నరు జనరలు ఆకెటుగారు బ్రిటిషు సేనానివద్దకు ప్రతినిధులను పంపుచున్నట్లు మడగాస్కరుముఖ్యపట్టణమగు ఆంటనానరివోలోని ఫ్రెంచి రేడియో ప్రకటించినది. విచీ వార్తాసంఘమును మడగాస్కరులో డియెగోసువరెజులోని బ్రిటిషురేడియోయును ఈ సంగతిని ప్రకటించెను. రాయబారములు ప్రారంభమైనట్లు గూడా విచీ వార్తాసంఘము పంపిన వృత్తాంతములో కలదు. కాని యుద్ధవిరామమునకు గాను జరుగు ఈ రాయబారములు ఫలప్రదమగువరకు యుద్ధము కొనసాగుచునే యుండును.

యుద్ధస్థితి

యుద్ధస్థితి బ్రిటిషువారికి చాలా అనుకూలముగా నున్నదనుటలో సందేహములేదు.

పడమటికోస్తాలో అంబాంజామరో మాండియాల మధ్యనున్న ఫ్రెంచిసేనలన్నియు లొంగిపోయినట్లు లండనులో అధికారరీత్యా ప్రకటింపబడెను.

ముఖ్యపట్టణమగు ఆంటనానరివో వంకకు బ్రిటిషు సేనలు సగముదూరము త్రోసుకొని పోయినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు.

బ్రిటిషు వారికి ఎక్కువ ప్రతిఘటనము లేదు.

బ్రిటిషు నౌకాదళము చేసినపని

మడగాస్కరు కోస్తాలో ముఖ్యమైన స్థలములలో సముద్రమార్గముగా బ్రిటిషు సేనలను దింపు నావలకు బ్రిటిషు నౌకాదళము తోడుగా పనిచేయుచు అమూల్యమగు సహాయము చేయుచున్నది.

చైనాలో భారతదేశ ప్రచారము

చంకింగ, సెప్టెంబరు 16:— చైనాలోని భారతీయ చైనీయసంఘమువారు భారతదేశ వ్యవహారములనురించి కొన్ని ఉపన్యాసములు ఏర్పాటుచేయుటకును, కొన్ని కరపత్రములను ముద్రించుటకును నిశ్చయించిరి. చైనాలో ఇదివరకు విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన చూచియాహు ఆగారు యీ సంఘమునకు ప్రెసిడెంటు.

నేటుకౌన్సిలు అధ్యక్షత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— నేటుకౌన్సిలు అధ్యక్షులగు సర్ మెనర్జీ దాదాభాయిగారు జబ్బుగా నున్నందున 21 వ తేదీ సమావేశము గానున్న సమావేశమునకు సర్ జేవిడు దేవదాసుగారు అధ్యక్షులుగా నుండునట్లు గవర్నరు జెనరలు గారు నియమించిరి. యిది ఇండియా గెజెటు ఎక్స్ట్రార్డినరీలో ప్రచురింపబడినది.

సవరణ

గుంటూరు మునిసిపాలిటి, గుంటూరు ఆంధ్ర దినపత్రికలో సెప్టెంబరు 12, 15 తేదీలు ప్రకటింపబడిన గుంటూరు మునిసిపాలిటీ ప్రచురణలలో గుంటూరుజిల్లా గజెటు సప్లిమెంటు తేదీ 12-9-42 బదులు 15-9-42 అని పాఠకులు చదువుకొనవలెను.

టెండరులు

మద్రాసు కార్పొరేషను

కార్పొరేషన్ కన్సర్వెన్సీ కాటిల్ డిపోలకు 1-10-42 లగాయతు ఆరు నెలలవరకు 30,00,000 పౌనల వరిగడ్డి, 2,00,000 పౌనల నేరుపశనగ నూనెపిట్టు సరఫరాచేయుటానికి 1942 సెప్టెంబరు 26 వ తేదీ సాయంత్రం 3 గం॥లవరకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారికి రిపన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు టెండర్ల దాఖలు చేసికోవచ్చును.

వరిగడ్డికి టెండరుఫారాలు ఫారం 1 కి రు 1/- చొ॥న మద్రాసు కార్పొరేషను హెల్తు ఆఫీసరుగారివద్ద చెల్లించి తీసుకోవచ్చును. డిపాజిటుక్రింద రు 500/- లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రసీదును ప్రతి టెండరుతోను పంపాలి. 2 వ అయిటమునకు మచ్చు పంపవలెను.

టెండరుదారులు తమ ఆస్తులువగైరాల వివరాలతో ఆర్థికస్థితిని తెలుపుతూ ఒక నోటు మెంటును దాఖలు చేసుకోవలెను.

మద్రాసుకార్పొరేషన్ తి 16-9-1942 } బి. పుల్లారెడ్డి, కమీషనరు.

కేరళ రోజ్ సోప్
అందమును చేకూర్చును

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములనువ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
పెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

సంభోగరత్నావళి (తెలుగు)

శుక్లనష్టము ధాతువృద్ధి ఇంద్రియ శుద్ధి రతిసమయము | ఇంకను అనేక మర్మములు అనుభవయోగములు ౧౧ గ్రంథము 100 వేదేలు గలది. | స్త్రీసంతోషం వశ్యస్వరం దీర్ఘశక్తి అనుభవ చికిత్సలు

పైపూతలు 1-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.
రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కావ్వేటినగరం (చిత్తూరుజిల్లా).

గర్భ నివారణకు, దంపతులకు, పని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0.
బహిష్టు ప్రావము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రావము. వెల రు. 2-5-0. శాంత్రాష్టకూడ తినకూడదు. పారిశుద్ధ్యము మార్కు కరపత్రము చూడుడు. కాయలు యింగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch:70, CORNWALLIS ST., Calcutta.

పాలసుగంధిలేపనం
నవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, మొలి వాటిని ఖండించును. 20 తులి డబ్బి 1/4 వి. పి. 0-7-0
పి. శి. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 5.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.
గుణములేనిచో డబ్బు తిరిగివేసెదము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, మాత్రలు పెంటిడ్ క్రీమ్ రు. 3 పిసా (పైపూతకు)
Dr. A. S. Murthy, Chicacole.

2 బిల్లలు లేక 10 చుక్కలు తీసికొనుడు
బలమైన నరములు లేనిదే మీకు దేహదార్ఢ్యముండదు. ఎల్లప్పుడు అలసియుండువానికి బలముగానుండు వానికి నరముల పటుత్వమే భేదము. నరములకు పోయిన బలమును త్వరలో చేకూర్చుటయే ఫాస్ఫరైన్‌కు గల గొప్ప విలువ. అది మీలోనుంచి మీరు పోగొట్టుకొనిన దానిని తిరిగి చేకూర్చును— బలము, సత్తువ, జీవశక్తి కలిగించును.


PHOSFERINE
ఫాస్ఫరైన్
నరముల అలసటవలన కల్గు బాధలన్నిటిని పోగొట్టును.
ప్రొప్రైటర్లు:
ఫాస్ఫరైన్ (అమ్మస్ & పార్సన్స్) లిమిటెడ్
బాత్‌బోర్డు, ఇంగ్లాండు.

సప్లా-జయకర్ల ప్రకటన

(1 వ పేజి తరువాయి)

దుర్భ్రమతో ఆత్మస్తుతి

ఇండియాలో అన్నిపార్టీల వారిలోను ప్రజలందరిలోను కూడా స్వాతంత్ర్యవాంఛ అత్యల్పకాలంలోనే చాలా అధికమయిందన్న విషయమును ముందుగా తెలుసుకొనుటకు తగిన భావనాశక్తి ఇండియా బ్రిటను దొరతనములకు చెరినవారిలో వక్కరికైనా లేకపోవుటవల్ల వారుదీని నిప్పటికిన్ని తెలుసుకోలేకుండానే వున్నారు. వారికిప్పటికిన్నీ యీ దుర్భ్రమ తొలగలేదు. "ఇప్పుడు యిండియాలో కోట్లకొలది ప్రజలు జరుపుతూవున్న యీ ఆందోళన మంతా తాను కోల్పోయిన ప్రతిష్ఠను మళ్లీ సంపాదించుకొనుటకు స్వార్థపరత్వముతో గాంధిగారు చేస్తున్న ప్రయత్నమునకు సంబంధించినదేగాని యిది నిజమైన రాజకీయాందోళనముకాదు, అనే దుర్భ్రమలో బ్రిటను దొరతనమువారిప్పుడుకూడా మునిగివున్నారు. అందువల్లనే వారాత్మస్తుతిని కూడా చేసుకుంటున్నారు. యీ అభిప్రాయము సరియైనదికాదు. దేశంలో కోట్లకొలది ప్రజలందరున్ను, కాంగ్రెసుతో యేకీభవించజాలనివారున్ను కూడా యిప్పుడు మనస్ఫూర్తకంగా స్వాతంత్ర్యమును కోరుతున్నారని మేము నిర్ధారణగా చెప్పగలము. ఇండియాదేశచరిత్రలో ఇండియా ప్రభుత్వమువారున్ను వారి సలహాదారులున్ను రాజకీయములనుగురించి విపరీతాభిప్రాయములను కలిగియుండుట కిదియే మొదటిసారి కాదు.

అనధికారుల సలహాను కోరకపోవుట

యుద్ధము ప్రారంభమైనప్పటినుంచిన్నీ అన్నిరాష్ట్రములలోను ప్రభుత్వముల బాధ్యతలు చాలా అధికమైనాయి. అప్పటినుంచిన్నీ చాలా రాష్ట్రములలో గవర్నరులు అనధికారులతో సలహాచేయకుండానే పరిపాలనమును జరుపుకున్నారు. సెంట్రలు గవర్నమెంటువారు కూడా అధికారులుగాని భారతనాయకుల సలహాను యే విషయములోనుకూడా కోరడములేదు. ప్రస్తుత స్థితిలో భారతశాసనసంఘముల సభ్యుల అభిప్రాయములను యిండియా దొరతనమువారు మిక్కిలి తరుచుగా తెలుసుకోవడమున్ను దాపరికము లేకుండా అన్ని విషయములను వారికి తెలుపడమున్ను ముఖ్యావసరమై నప్పటికిన్ని వీరిఅభిప్రాయములనుకూడా దొరతనమువారు తెలుసుకోవడములేదు. అన్ని విషయములను దాపరికము లేకుండా శాసనసంఘముల సభ్యులకు దొరతనమువారు తెలియజేయడము లేదు.

రాజప్రతినిధి సరియైన ప్రయత్నము చెయ్యలేదు

ఇపుడు దేశంలో మిక్కిలి ప్రమాదకరమైన స్థితి యేర్పడినమాట నిజమే. ఇది ప్రమాదకరము కాదని మేము తెలుపుటలేదు. దేశమందంతటను దౌర్జన్యముతోను నిర్మూలనముతోను కూడిన దుష్కార్యములను చాలా మంది చేశారు. వీరు చేసిన అకృత్యములను క్షమించవలెనని మేము కోరుటలేదు. ఇవి జరుగకుండా చేయుటకు యిండియాదొరతనమువారుముందుగా యెందుకుప్రయత్నించలేదు? సత్యాగ్రహమును ప్రారంభించుటకు ముందుగా గాంధిగారు రాజప్రతినిధితో మాటలాడి గోరినపుడు రాజప్రతినిధి గాంధిగారి సూచన నెందుకు తిరస్కరించవలెను? ఈ అల్లరులవిషయములో రాజప్రతినిధి ప్రభుత్వముమీదనే సంపూర్ణమైన బాధ్యత వున్నదని ఇప్పుడు బ్రిటను ప్రభుత్వంవారు చెబుతున్నారు. గాంధిగారినీ ముఖ్యములైన యితర పార్టీలనాయకులను సమావేశపరచి రాజప్రతినిధివారితో ఆలోచించుట మిక్కిలి అవసరమైన కర్తవ్యము కాదా? ఇప్పుడు దేశమందంతటా దౌర్జన్యముతోకూడిన అకృత్యములను చేసినవారి నందరిని మేము పూర్తిగా నిరసిస్తున్నాము. ఈలాటి అల్లరులు జరిగినందుకు మేము చాలవిచారిస్తున్నాము.

ప్రభుత్వం అవలంబించినవిధానం

ఈ విషయములో దొరతనమువారు పూర్తిగా నిరుపయోగమైన పద్ధతి నవలంబించినందుకుకూడా మేము చాలా విచారిస్తున్నాము. దేశములో జరిగిన అల్లరులను అరాజకస్థితిని అణచివేయుటలో కొన్ని స్థలములలో అధికారులు చేసిన యేర్పాటులనుకూడా మేము ఆమోదించజాలము. ప్రస్తుత స్థితిలో సత్యాగ్రహమును ప్రారంభించవద్దని ఆగస్టు 8 వ తేదీకి పూర్వమే మేమిద్దరమున్ను గాంధిగారిని ప్రార్థించాము. అన్నిపార్టీల నాయకులను ఆహ్వానించి సభను జరుపవలసిందని రాజప్రతినిధినీ రాజప్రతినిధి కార్యసంఘములో సభ్యులుగా వున్న భారతీయులనుకూడా మేమప్పుడేకోరాము. దేశములో శాంతినికాపాడుటకు దొరతనమువారు సర్వవిధములా ప్రయత్నించవలెను. ఇందునిమిత్తము ప్రయత్నించేవారికి రాజప్రతినిధి ముఖ్యముగా సహాయము చెయ్యవలెను. వారి సలహాను వినవలెను అని మేము ముఖ్యముగా కోరాము. దురదృష్టమువల్ల గాంధిగారున్ను రాజప్రతినిధియున్ను కూడా మా సలహాను వినలేదు. ఆ సమయములో దొరతనమువారు తొందరపడినట్టు నాయకులను కూడగట్టుకొని వచ్చియుండవలసింది. "మేము మా బాధితులను గుర్తించియేవున్నాము. మేము ప్రజలకు సంతృప్తిని కలుగజేస్తాము. 1940 ఆగస్టు 8 వ తేదీని చేయబడిన ప్రకటనలోను దరిమిలాను క్రిప్సుగారుచేసిన ప్రకటనలోను తెలుపబడిన హక్కులకంటే యెక్కువగా యియ్యబడునని ప్రజలు భావించగూడదు." అని యిండియా దొరతనము వారొక ప్రకటన చేసివుండవలసింది. రాజకీయములలో విశేషముగల రాజనీతిజ్ఞుల కిది ముఖ్యకర్తవ్యము. వారిలాగు చేసివుంటే దేశంలో యిటువంటి స్థితి కలిగివుండేదికాదు.

దేశీయులందరూ కూడా విప్లవకారులేఅని భావించకూడదు

దేశంలో అల్లరులు అక్రమములు జరిగినపుడు వాటిని వెంటనేఅడచివేసి దేశంలో శాంతిక్రమములను నెలకొల్పుటయే దొరతనమువారి మూలసూత్రమని మాకు స్పష్టంగా తెలిసివున్నది. దేశీయులందరూ కూడా విప్లవకారులే. వారిలో కొందరు ప్రారంభదశలోవున్నవారు. మరికొందరు గడిదేరినవారు" అని దొరతనమువారు నిశ్చయించుట న్యాయముకాదు. నిజమైన రాజభక్తులు కొంచదరుంటారు. తాము నిజమైన రాజభక్తులు కాకపోయినా అటువంటి నమ్మకము దొరతనమువారు విప్లవకారులతో రాయబారాలను జరిపి వారిని సుముఖులనుగా చేయగలిగారనుటకు బ్రిటను దేశచరిత్రలో చాలా నిదర్శనాలున్నాయి. స్వర్గీయ చిత్తరంజన దాసుగార్లు జైనుక చెరసాలలో వున్న సమయములో ప్రభుత్వోద్యోగియైన ఒక బ్రిటను దేశీయుడు దాసుగారిని గురించి అగౌరవకరంగా మాట్లాడాడు.

"నేడు ఖైదీలుగా వున్నవారే రేపు మంత్రులు కావచ్చును. నేడు మంత్రులుగా వున్నవారు రేపు ఖైదీలుకావచ్చును. గనుక దాసుగారిని గురించి ఈవుద్యోగి యీలాగు మాట్లాడుట మిక్కిలి గర్హ్యము." అని అప్పుడు రాజప్రతినిధిగా వుండిన ప్రభువు వుదారభావముతో చెప్పాడు. ఈ విషయము మాలో ఒకరికి రూఢిగా తెలుసును. ఇప్పుడు పార్లమెంటులో చర్చిలు అమెరీగార్లుచేసిన వుపన్యాసములవల్ల భారతీయుల మనస్సులలో మిక్కిలి హానికరములైన అభిప్రాయాలు కలుగుతాయని మేము నిర్ధారణగా చెప్పగలము.

జాతీయ ప్రభుత్వము నేర్పరచవలెను

పైని తెలిపిన విషయములన్నీ మా విమర్శకు సంబంధించినవే. ఈ దిగువను మేము కొన్ని సూచనలను చేస్తున్నాము.

1. ముస్లింలీగు, హిందూమహాసభ మొదలైన రాజకీయపార్టీల సహాయముతో వెంటనే యిండియాలో జాతీయ ప్రభుత్వము నేర్పరుచుటకు యిప్పుడైనా బ్రిటను దొరతనమువారు గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. చెరసాలలలో వున్న కాంగ్రెసు నాయకులతో రాయబారములను జరుపుటకు యీ పార్టీల వారికి అన్ని అవకాశములను కలుగజేయవలెను. తాము చెరసాలలో వుండి యీ పార్టీల నాయకులతో రాయబారములను జరుపుటకు కాంగ్రెసు నాయకులు అంగీకరించని యెడల స్వదేశీయులైన యీ పార్టీల నాయకులతో రాయబారాలను జరుపుటకు కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలెను.

(2) కొన్ని పార్టీలవారు కొన్ని మరతులను మిక్కిలి పట్టుదలతో కోరుతున్నారు యుద్ధము ముగిసిన తరువాత యిండియాకు తగిన రాజ్యాంగ విధానము స్థిరముగా నిర్ణయించబడును. అప్పుడీ మరతులను గురించి ముఖ్యముగా ఆలోచించబడునని రాయబారములను జరిపేవారు అన్ని పార్టీలవారికిన్ని మిక్కిలి స్పష్టముగా యిప్పుడు తెలియజేయవలెను.

(3) కాంగ్రెసు నాయకులతో రాయబారములను జరుపుటకు పూనుకున్న పార్టీల నాయకులు సత్యాగ్రహమును విరమించవలెనని కాంగ్రెసువారిని కోరవలెను. వారికి నచ్చజెప్పవలెను. కాంగ్రెసువారు సత్యాగ్రహమును విరమించుటకు అంగీకరించనియెడల జాతీయప్రభుత్వము నేర్పరచుటకు కోరబడిన యితర పార్టీలవారు సత్యాగ్రహము నడచివేయుటకు తమకు అవసరమని తోచిన యేర్పాటులను నిరపేక్షతరముగా చేయుటకు వారికి స్వాతంత్ర్యముండవలెను.

(4) శత్రువులు దేశమును వశపరచుకోకుండా చేయుటకు మేము నిష్కపటముగా మాకు వుత్తమములైన యేర్పాటులనన్నిటిని చేస్తాము. యుద్ధము ముగిసేవరకు దేశములో యిప్పుడు సీసలుగా జరుపుతూవున్న సైనిక కార్యముల కన్నిటికిన్ని మేము సహాయము చేస్తామేగాని వాటికి ఆటంకములను కలిగించము. మిలిటరీ పోలసీవిషయంలోకూడా మేము నిరోధములను కలుగజేయము. లండనులో యుద్ధమంత్రివర్గంవారి సలహాప్రకారము భారత ప్రధానసేనానియై యిటువంటి వ్యవహారములనన్నిటిని జరుపుటకు మేము మనఃపూర్వకంగా అంగీకరిస్తాము అని జాతీయ ప్రభుత్వము నేర్పరుచుటకు కోరబడిన పార్టీలవారు మిక్కిలి స్పష్టముగా ముందుగానే వక్రప్రకటనను చెయ్యవలెను.

(5) లండనులో యిండియామంత్రి కార్యాలయమును యిండియామంత్రి పదవిని వెంటనే రద్దుచేయవలెను. ఈ కార్యాలయముమీదను, యిండియామంత్రి మీదను భారతీయులకు అవిశ్వాసం మొదటినుంచీకూడా హెచ్చుగానే వుంది. గత రెండేళ్లలోను యిది చాలా అధికమయింది.

(6) ఇండియా బ్రిటను దేశములకు సంబంధించిన యితరసమస్యలనన్నిటిని యుద్ధము ముగిసిన తరువాతనే పరిష్కరించవలెను.

(7) ఇండియా దేశరక్షణ సమస్య మిత్రమండలి దేశాలన్నిటికిన్నికూడా మిక్కిలి ముఖ్యమైనదిగానే వుంది. గనుక యిపుడు ఇండియాలో జరుగుతూవున్న దారుణములైన అల్లరులన్నీ వెంటనే పూర్తిగా అడగిపోవుటవున్ను, భారతీయుల కంచరికిన్నీ సంతృప్తి కలుగుటకున్ను తగిన యేర్పాటులను వెంటనే చేయుటనుగురించి మిత్రమండలి దేశాల ప్రభుత్వములవారుకూడా యిప్పుడు సర్వశక్తులను వుపయోగించవలెను. ఇటువంటి ప్రచారమును తాము చేయుటవలన కలిగే అనర్థమును లెక్కచేయకుండా బ్రిటను యిండియా దేశములలో ప్రభుత్వములకు సంబంధించినవారిప్పుడు వుపన్యాసములను, ప్రకటనలను చేస్తున్నారు. వీరిటువంటి ప్రచారమును వెంటనే నిలిపివేయవలెను.(అ. ప్రె.)

బియ్యం యెగుమతి

మరికొన్ని నియమములు

మద్రాసు, సెప్టెంబరు 17:—
చెన్నరాష్ట్రంనుంచి యితరరాష్ట్రాలకు వడ్లను, బియ్యమును యెగుమతిచేయటంలో అదివరకు కొన్ని నియమములను ప్రభుత్వంవారు చేసిరి. ఇప్పుడు యీరాష్ట్రంలోనే ఒక జిల్లానుండియింకొకజిల్లాకు యెగుమతి చేయటంలోగూడా నియమముల విధించిరి.

ఈనియమాలప్రకారం చిన్నబండినుంచి పెద్దబండిలోకి మార్చు అవసరమైతే యే స్టేషనులోనున్ను యెగుమతికి తీసుకోరు.

దక్షిణ ఇండియా రయిల్వేలో మద్రాసు జిల్లాలోయే స్టేషనులోగాని, చెంగల్పట్టు, ఉత్తరార్కాడు, సేలం, కోయంబుత్తూరు స్టేషనులలోగాని సరుకు రవాణాకు తీసుకోరు. అందుచేత తంజావూరుజిల్లాలోను, దక్షిణార్కాటు జిల్లాలో కొన్ని భాగములలోను, తిరుచునాపల్లి జిల్లాలోను చెన్నరాజధానిలో బియ్యం వడ్లు తక్కువగా ఉండే తిరునల్వేలి, రామనాథ్, మధుర, సేలములకు యెగుమతి చేయవచ్చును.

మద్రాసు సదరన్ మహారటారైల్వేలో దత్తమండలాలలో చిత్తూరు జిల్లాలో విశాఖపట్నం జిల్లాలో యే స్టేషన్లోగాని వడ్లు బియ్యం రవాణాకు తీసుకోరు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు స్టేషనలనుంచి మలబారుకు, కోయంబత్తూరు, నీలగిరీలు, దత్తమండలాలు, విశాఖపట్నములకు యెగుమతి చేయబడును.

మద్రాసులో సైనికుల పరేడు

మదరాసు, సెప్టెంబరు 17:—
నేడుదయం 7-30 నుండి 10-30 వరకు మద్రాసు జార్జిటవునులోనుండా మౌంటు రోడ్డునుండా సైన్యములు నడిచినవి. ఇందు సాయుధ అశ్వదళములు, పదాతులు, టాంకులు, ఫిరంగులు గలవు. ఇవన్నియు సాధనలనుండి తిరిగి వచ్చుచున్నటుల తెలియుచున్నది.

అరేబియా సముద్రంలో శత్రుజలాంతర్గాములు

బొంబాయి, సెప్టెంబరు 15:—
అరేబియాసముద్రంలో బొంబాయి రేవుకు 20 మైళ్లదూరంలో శత్రు జలాంతర్గాములు కన్పించెను. అచట కోస్తాప్రాంతములో గస్తీ తిరుగుచున్న పహరానావలు నీటిలోనికి ఫిరంగులను కాల్చెను. ఇండియా నుంచి నావలు సముద్రమార్గముల వెంట పోకుండునట్లుగా, అట్టినావలను ముంచుటకై యీ జలాంతర్గాములు తిరుగుచున్నవి

సెయింటుజాన్సు, సెప్టెంబరు 16:—
న్యూఫవుండ్లాండుకు బ్రిటిషు ఉపప్రధానియగు ఆట్లీగారు విచ్చేసిరి. న్యూఫవుండులాండులో వీలైనంతమందితో కలిసికొని మాట్లాడుటకు వచ్చితిననియు, ఇంగ్లండుతో కలిసి న్యూఫవుండ్లాండుకూడా పరస్పర విశ్వాసంతో యుద్ధమునందు చేరోడువాదోడుగా వ్యవహరించవలె నని చెప్పిరి.

కిన్నావద్ద జపాను తిరోగమనం

లాంచీవైపుగా జపానుసేనలు పోవుట

చుంకింగు, సెప్టెంబరు 16:—
వైనాలోని చికియాంగు రాష్ట్రములోని కిన్నానగరమునకు ఆగ్నేయముగా నున్న పూయీనుండి జపానుసేనలు జెనుకకు పారిపోవుచుండెను. జెనుకకుపోవుచున్న యీ జపానుసేనలు ఒకచోట స్థావరంగా నిల్పుటకు ప్రయత్నించుచున్నవి. వైనాసేనలు జపానుసేనలను వెంటాడి తరుముచున్నవి.

సెప్టెంబరు 12 తేదిని కిన్నాకు పడమరగా నున్న జపానుసేనలు ముందుకు సాగి వచ్చి టాంకే అను పట్టణమువరకు చేరెను. సెప్టెంబరు 14 వ తేదిని వైనాసేనలు ఆ జపానుసేనలను జెనుకకు తరుముకొట్టగా జపానుసేనలు లాంచీవైపుగా పారిపోయెను. లాంచీమీదకు కూడా వైనాసేనలు దండెత్తుచున్నవి. జపానుసైనికులలో వందలకొలదిగా మరణించిరి.

మాండలేపై బ్రిటిషు విమానదాడి

ఢిల్లీ, సెప్టెంబరు 16:—
సెప్టెంబరు 14 తేదీని బ్రిటిషువిమానాలు మాండలేమీద బాంబులు వేసెను. ఐరావతీ నదీతీరమున నున్న ఒక భవనంమీద బాంబుపడెను. బ్రిటిషువిమానాలు భద్రంగా తిరిగివచ్చెను.

ఈజిప్టులో విమానవిజృంభణము

టోబ్రూకువద్ద బ్రిటిషునావలు ముంచబడెను

కైరో, సెప్టెంబరు 16:—
ఈనెల 15 తేదీ రాత్రి యీజిప్టులోని యుద్ధరంగంలో కొలదిగా శత్రువిమాన సంచలనం హెచ్చెను. శత్రు విమానములతో పోరాటం జరిగెను. ఒక శత్రువిమానం పడగొట్టబడెను. మరికొన్ని చెడగొట్టబడెను.

2 బ్రిటిషునావల ముంపు

లండను, సెప్టెంబరు 16:—
టోబ్రూకువద్ద ఇటీవల బ్రిటిషుప్రభుత్వనావలైన (1) సీకు, (2) జూలూ అను రెండునావలు ముంచబడెను.

టోబ్రూకువై విమానదాడి

కైరో, సెప్టెంబరు 16:—
సెప్టెంబరు 15తేది రాత్రి టోబ్రూకుపై బ్రిటిషువిమానాలు దాడి చెడలెను. పెట్రోలు కొలీలమీద బాంబులుపడి పెద్ద మంటలు పుట్టెను.

క్రీటుమీద విమానదాడి

క్రీటులోని హెరాక్లియనులోని రేవులమీద గతరాత్రి బాంబులు వేయబడెను. రేవుపై బాంబులు పడెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 17:— 12-30 ము.

సవరను 1-కి	(టోకుధర)	42-10-0
సవరను 1-కి	(చిల్లరధర)	42-12-0
పెట్లా బంగారు	(తులం)	57-6-0
గోల్డుమూసా తులము 1-కి		57-0-0
సీసు వెండి తులము 100-కి	(రెడి)	91-0-0
బారు వెండి	,, (వాయి)	
వెండి తులం	1-కి	0-14-9

ట్రాపికల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ఆఫీసు: న్యూఢిల్లీ.
దిగువ అంకెలే ప్రత్యక్షంగా తెలుపుతున్నవి

1941 లో పూర్తిచేసిన క్రొత్త వ్యాపారం	రు. 16,67,575
ప్రీమియం ఆదాయం	రు. 5,11,862
జీవితభీమా నిధి	రు. 12,54,173
ఖర్చుల దామాయిషా	రు. 19.30%

ఆంధ్రాజిల్లాలలో మా కంపెనీ తరఫున ఏజంట్లుగా పని చేయుటానికి పలుకుబడి గలవారు కావాలి. ధారాళమైన షరతులు యివ్వబడును.
వివరాలకు యీ దిగువ అడ్రసుకు వ్రాసుకోండి:
బ్రాంచి మానేజరు, 5, గోపాలకృష్ణరోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.
లేక
సి. రాజగోపాలరావుగారు, బి. ఏ., చీఫ్ ఏజంటు, కాకినాడ, తూర్పుగోదావరిజిల్లా.

ఆకసము
ఆక్రమించి
గెల్పొందుడు!
గవర్నరు
యుద్ధనిధికి
చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

విశేషమైన
భద్రతగల
బిడ్డల ఆహారము
Glaxo
గ్లాక్సో
వైద్యప్రపంచము చే
ఆమోదింపబడినది.
యజమానులు ఖరీదును హెచ్చింపలేదు



కోడక్ రెగులర్ • వెరిక్రోమ్
పానటామిక్-X • సూపర్-XX
కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండులో స్థాపితము)
బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు.

మద్రాసు ప్రభుత్వం 125 లక్షల ఋణము

వడ్డీరేటు నూటికి 3/-

1955 సం॥లో తీర్చబడును

మద్రాసు, సెప్టెంబరు 15:— 1955 వ సంవత్సరము సెప్టెంబరు 18 వ తేది ఋణమును తీర్చివేయు షరతుతో మద్రాసుప్రభుత్వంవారు 125 లక్షల ఋణము కావలెనని ప్రకటించిరి.

1937 ఏప్రిలు 1 వ తేదిమందు ఇండియా ప్రభుత్వంవారి వద్దర ప్రతిభద్రసహితమును పెట్టుబడి ఖర్చుకు గాను తీసికొన్న అప్పును తీర్చివేయుటకై ఇప్పుడు ప్రజలదగ్గర మద్రాసు ప్రభుత్వంవారు రుణము వసూలుచేయదలచుచున్నారు:

రుణము తీర్చుబడుననుటకు గాను మద్రాసు ప్రభుత్వంవారు తమ యాస్తి ఆదాయమును హామీగా ఉంచుచున్నారు.

నూటికి 97½

97½ రూపాయలిచ్చిన నూరురూపాయల ఋణ మిచ్చినట్లుగా భావించుకొనబడును.

సెప్టెంబరు 18 వ తేది

1942 సెప్టెంబరు 18 వ తేదీ ప్రజలు ఋణముగా ప్రభుత్వమున కొసగదలచిన మొత్తములను కట్టవచ్చును. 125 లక్షల మొత్తము చేకూరగానే వెబ్బుటీసుకొనుటను ప్రభుత్వంవారు ఆపివేసెదరు.

125 లక్షలకన్న హెచ్చు మొత్తము వసూలైనచో ఒక్కొక్కరిచ్చిన డబ్బులో ఎంత దీసికొనవలెనో ఒక లెక్క ప్రకారం నిర్ణయింతురు. తీసికొననిమొత్తం తిరిగి పంపించివేసెదరు. ఇట్లు తిరిగి పంపించు మొత్తములపై ప్రభుత్వంవారు వడ్డీ ఇయ్యరు.

వడ్డీ 3%

ఋణంగా తీసికొన్న డబ్బునిగాన వడ్డీ నూటికి 3 చొప్పున ఇయ్యగలరు. ఈ వడ్డీ ఆరు నెలలకొకమాటు ఇయ్యగలరు- మార్చి 18 వ తేది సెప్టెంబరు 18 వ తేది. వడ్డీ మొత్తము పై ఆదాయపుపన్ను విధింపబడును. మద్రాసు రాష్ట్రంలో ట్రెజరీలలోను సబ్ ట్రెజరీలలోను, బెంగుళూరు తిరువనంతపురం హైదరాబాదులలోని సెంట్రలు ట్రెజరీలలోను మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలోని ప్రభుత్వఋణకార్యాలయాలలోను ప్రజలు వడ్డీ మొత్తములను పుచ్చుకొనవచ్చును.

స్టాపు సర్టిఫికెట్లనుగాని ప్రామిసరీ నోట్లనుగాని ఋణమిచ్చినవారికి ప్రభుత్వంవారొసగెదరు ప్రామిసరీనోట్లు 100, 500, 1000, 5 వేలు, 10 వేలు, 25 వేలు, 50 వేలు లక్షరూపాయల విలువగలవై యుండును. స్టాపు సర్టిఫికేట్లు ప్రామిసరీనోట్లు, తీసికొన్న మొత్తం ప్రభుత్వము తిరిగి చెల్లించునంతవరకు నర్తు.

నూరు రూపాయలుగాని నూర్ల రూపాయలుగాని ఋణమొసగుట కనుమతికోరుచు ప్రజలు దరఖాస్తు పెట్టుకొనవలెను. ఈదరఖాస్తులను మద్రాసులోని ఇంపీరియల్ బ్యాంకుకు, అనంతపూరుచిత్తూరుకర్నూలు తంజావూరులలోని ఇంపీరియలు బ్యాంకు ట్రెజరీ పేఆఫీసులకును బెంగుళూరు తిరువనంతపురం ఇంపీరియల్ బ్యాంకు బ్రాంచీలకుగాను మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ రిజర్వు బ్యాంకు కార్యాలయములకును పంపవచ్చును. దరఖాస్తు ఫారములుగూడ పైచోట్లలోదొరుకును. 18వ తేది చేరునట్లుగా దరఖాస్తుతోపాటు ఋణమొత్తమును ధనరూపముగా పంపవచ్చును. లేదా చెక్కు పంపినచో, ఇంపీరియల్ బ్యాంకులోగాని రిజర్వుబ్యాంకులోగాని వసూలు చేసికొనుటకు వీలుగానుండవలెను.

ఋణములో నూటికి 1½ వంతు మొత్తమును ఋణపత్రములను కొని ఋణముతీర్చుటకుగాను ప్రభుత్వం ప్రత్యేకించును.

ఋణమును తీర్చుటకు వలయు యితర మొత్తములుగూడ ప్రత్యేకింపబడును.

వెరళ్లలో వంటలు

మదరాసు, సెప్టెంబరు 17:— ఇంజ్లపెరళ్లలో 25 సెంట్ల భూమికిపైగానున్న ఖాళీస్థలంలో కాయగూరలుకాని, ఆహారపు పంటలుగాని పండించుకొన్నచో పన్ను విధించబడదని 1912 జూను నెలలో ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఈసౌకర్యం ధాన్యానికికూడ వర్తించునా, కాయధాన్యానికి మాత్రమేనా యని సందేహంవచ్చి కొందరు అడిగిరి. ఇంజ్లకు చేగువగ పెరళ్లలో వరిపంట రయితులు పండించుకోరని, అట్లా పండించుట ఆరోగ్యకరం కాదని ప్రభుత్వంవారు తలంచిరి. కావున అటువంటి శిస్తు రద్దు సౌకర్యం పెరళ్లలో వరిపంటకు పనికి రాదని తెల్పుచున్నారు.

సిలోనుకు బియ్యం సప్లయి

ఆంధ్రజిల్లాలలో సిలోను ప్రభుత్వం కొనుగోలు అధికారి

ఆంధ్రదేశంలో ధరలు పెరుగునని ఆందోళన

(ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 15:— సింహళ ద్వీపమునకు బియ్యము సరఫరా నిమిత్తము సిలోనుప్రభుత్వపు ఆడిటరు-జనరలు కె. కనకరత్నంగారు యీమధ్య బెజవాడకు వచ్చిరి.

సయామునుండి బర్మానుండి సెలకు సుమారు 7500 టన్నుల బియ్యమును సిలోను ప్రభుత్వము కొనుమతి చేసికొనుచుండెడిది. ఈ దేశములనుండి బియ్యముసరఫరా పడిపోయిన తరువాత సిలోను బియ్యము సప్లయికి ఇబ్బందిపడుచున్నది. వారమునకు మనిషి కొకరికి నేరుబియ్యము చొప్పున ఆ ప్రభుత్వమువారు ప్రజలకు పంపిణీ చేయుచున్నారు.

మద్రాసునుండి సప్లై

మద్రాసు ప్రభుత్వమువారు మనరాజధానినుండి ఇతరప్రాంతములకు బియ్యము యేగుమతి నిషేధించినమీద సిలోను ప్రభుత్వమువారి కోరికమేరకు సెలకు 1500 టన్నుల బియ్యము సరఫరాచేయుట కియ్యకొనెను. ఇదివరకు ఈ 1500 టన్నుల బియ్యము కోటాను కావేరిడెల్టాప్రాంతమున సరఫరాచేయుట కేర్పాట్లుచేసిరి. అక్కడ ప్రస్తుతము బియ్యము చాలకుండుటచే సిలోనకు పంపవలసిన కోటాను బెజవాడ ప్రాంతమునుండి పంపుటకు మద్రాసు ప్రభుత్వము యేర్పాట్లు చేసినది. ఈ యెగుమతికి కావలసిన బియ్యము క్రొత్తగా నియమింపబడిన ధాన్యపు కొనుగోలు ఉద్యోగిద్వారా కొనబడును.

ఆంధ్రదేశమునుండి సప్లయి

ఈ సందర్భమునసే సిలోను ప్రభుత్వపు ఆడిటరు జనరలుగారు ఈ ప్రాంతమునకు వచ్చి తూర్పుగోదావరి జిల్లాకలెక్టరును కృష్ణాజిల్లా కలెక్టరును కలిసికొని సంప్రదించిరి.

ఈ బియ్యము బందరు కాకినాడ రేవుల ద్వారా పంపబడునట. ఈ రెండు జిల్లాల కలెక్టరులుగూడా త్వరగా ఈ బియ్యపు సరఫరా జరుగుట కప్పుడే ఏర్పాట్లు చేయుచున్నారని తెలియుచున్నది.

కనకరత్నంగారు బెజవాడ, బందరు, కాకినాడలలో ధాన్యపువర్తకులతో కూడా ఈ విషయము గురించి సంప్రదింపులు జరిపిరట.

ఆంధ్రప్రముఖుల ఆందోళన

ఈప్రాంతమునుండి సిలోనకు యెగుమతి చేసిన యెడల తెలుగు జిల్లాలకు బియ్యము సరిపోక పోవచ్చునని చాలమంది వర్తకులు జడియుచున్నారు.

శ్రీ జయతిలకగారి రాక

సింహళద్వీపపు మంత్రియైన జయతిలకగారు బియ్యపు సరఫరానిమిత్తము సంప్రదింపులు జరుపుటకు కలకత్తా వెళ్లియుండిరి. బెంగాలు వర్తకులు బియ్యము సిలోనుకుపంపడమును నిషేధించిరి. ఈ సందర్భమున వర్తకులలోను ప్రజలలోను చాలా అలజడి బయలుదేరినది. ఈసందర్భమున బియ్యపు ధరలు చాలపెరుగుననికూడా ప్రజలు భీతి చెందుచున్నారు.

న్యాయస్థానవార్తలు

పులివెందుల కేసు అపీలు

న్యా॥ లక్ష్మణరావుగారి యెదుట

మదరాసు, సెప్టెంబరు 15:— దేవరెడ్డి సోమిరెడ్డి మరి 15 మంది పులివెందుల పరిసర గ్రామవాసులు అక్రమ సంఘ సభ్యులుగ నుండి కర్రలు బల్లెములతో పులివెందుల పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులగు సోగల చిన్నసుబ్బయ్య అను వానిని 17-5-42 వ తేదీన కొట్టిరను 148, 149, 452, 120 బి, సెక్షను నేరములకై ప్రొద్దుటూరు సబు మేజస్ట్రేటుగారు కేసు విచారించుచున్నారు. జిల్లా జడ్జిగారు యిరువురికి జామీను విడుదల అంగీకరించి, యితరులకు నిరాకరించిరి.

డి సోమిరెడ్డిగారును, మరి 13 గురు ముద్దాయిలును జామీను దరఖాస్తు పెట్టుకొనగా హైకోర్టు న్యా॥ లక్ష్మణరావుగారు జామీనుపై విడుదల ఉత్తరువు చేసిరి.

బారిస్టరు వేపాగారు ముద్దాయిల తరపున హాజరయిరి.

భారతశాసనసభలో ప్రశ్నోత్తరాలు

(1-వ పేజీ తరువాయి)

'నదను విజ్ఞాపనము ఇండియా ప్రభుత్వమువారి నిరసనామాకు సంపబడియుండలేదు. ఈ కారణముచేత అందువిషయమై నేనేమీ చెప్పజాలను' అని హోంమెంబరు చెప్పెను.

విజ్ఞాపనము జరిగిన సంగతి గౌరవనీయ సభ్యునికి తెలియునా? అని నియోగిగారడిగిరి.

హోం మెంబరు: విజ్ఞాపనము యొక్క ప్రతి నాకవధానిని నాకు పంపిరి.

నియోగి: విజ్ఞాపనములో హోంమెంబరు పంటుపై ఆరోపణ లుండుటచేత, చర్య తైకొనుట వసర మని హోంమెంబరు తలపడా?

హోంమెంబరు: హోంమెంబరు ప్రభుత్వమువారు చర్యతైకొనవలెనని యుద్దేశించియుండినచో, విజ్ఞాపనము సుహోంమెంబరు పార్టుమెంటువారికి పంపియుండవలసినది.

ప్రశ్న:— ఈవిషయము నిపుడు హోంమెంబరు గమనమునకు తెచ్చితిమిగనుక హోంమెంబరు చర్యతైకొనసిద్ధముగా నున్నారా?

ఇతరుల చిరునామాకు పంపిన విజ్ఞాపనము విషయమై చర్యతైకొన నేను సిద్ధముగా లేను అని హోంమెంబరనినట్లు వినవచ్చెను.

ఈవిషయమున సభలో హోంమెంబరుకు తెలిపినూరటగూడ నతను విజ్ఞాపనమును గమనించుట కెందుకు నిరాకరింపవలెను? అని నియోగిగారు ఉద్రేకముతో నడిగిరి.

ప్రత్యుత్తరము లేదు.

మహమ్మదీయులపై సాముదాయక జరిమానా లండవు

సాముదాయక జరిమానాల విషయమై అబ్దుల్‌గనీగారడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంమెంబరు యిట్లు చెప్పెను:—

మహమ్మదీయులు అల్లరులు చేయుచో ప్రతికేసును విచారించి, నేరస్థులను తగినట్లుగా శిక్షించు ఆచారమును సామాన్యముగా రాష్ట్రీయప్రభుత్వములు అవలంబించుచున్నవి. సాముదాయక జరిమానాలు యెట్టి నేరములకు విధింపబడుచున్నవో అట్టి నేరములను మహమ్మదీయులు చేసినని నిశ్చయమైనప్పుడు తప్ప, మహమ్మదీయులనుండి సాముదాయిక జరిమానాలను వసూలుచేయుటలేదని యింతవరకు చేరిన వార్తలవలన తెలియవచ్చినది.

సర్దార్ శార్దూలసింగు నిర్బంధావాసము

మౌలానా జఫరాలీఖాను ప్రశ్నకు ప్రత్యుత్తర మొసగుచు హోంమెంబరు యిట్లు చెప్పిరి:—

దేశక్షేమమునకు సంబంధించిన కారణములకుగాను సర్దార్ శార్దూలసింగు కావిషీరుగారిని మార్చి 9 తేదీనుండి లాహోరుజిల్లాలో నొక ప్రత్యేకగృహంలో నుంచిరి. ఇందుకు కారణములు తెలుపుట దేశక్షేమమునకు భంగము కలుగజేయును. సాధారణజెయిలు కు ఆయన నెప్పుడు మార్చవలెనో ప్రస్తుతము చెప్పజాలము. జైదీప్రవర్తనగరిగా చేకపోవుటచేత మొదట యిచ్చిన ప్రత్యేక సౌకర్యములను తొలగింపవలసి వచ్చెను. ఇప్పుడాతడు సాధారణ సెక్యూరిటీ జైదీగా చూడబడుచున్నాడు. కాని అతని ఆరోగ్యమునకు కావలసిన సౌకర్యములు, పత్రిక యిచ్చుచున్నాము. అతనికష్టపెట్టుటలేదు. ప్రత్యేక సౌకర్యములను తొలగించినప్పుడు ఆయన 24 గంటలు ఆహారమునూనెను. కాని తరువాత సరిగానే భోజనము చేయుచున్నాడు.

కాల్పులలో 658 మరణములు 1003 గాయపడిరి

అబ్దుల్‌గనీగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంమెంబరు ఈ క్రింది ప్రత్యుత్తర మొసంగిరి:—

పోలీసు కాల్పులవలన 840 మంది మరణించినట్లు, 850 గాయపడినట్లు యిటీవల వచ్చిన సనివేదికలవలన తెలియవచ్చెను. ఈ సంఖ్యలు సమగ్రమైనవి కావు. బీహారులో కొన్ని ప్రాంతముల సంఖ్యలు సరిగా చేరలేదు. మిలిటరీవారు కాల్పుటవలన 318 మంది మరణించి 153 గాయపడిరి.

ప్రభుత్వ సిబ్బందికి నష్టము

31 పోలీసులు మరణించిరి. చాల మందికి గాయములు తగిలెను. కాని గాయములు స్వల్పము. 11 గురు పైనికులు మరణించిరి. 7 గురు గాయపడిరి. పోస్టు టెలిగ్రాఫ్ రైల్వేలు గాక తక్కిన సివిల్ ఉద్యోగులలో 7 గురు మరణించిరి. 13 గురు గాయపడిరి.

పోస్టు, టెలిగ్రాఫ్ రైల్వే ఆస్తివిషయమై యిదివరలో తెలిపిన లెక్కలుగాక, 70 పోలీసుస్టేషనులు, పోస్టులను దాడి జరిగెను. వీని లో 45 నాశమయ్యెను. ఇంకా 815 భవనములపై దాడులు జరిగెను. వానిలో అత్యధికభాగము నాశమయ్యెను. వీనిలో కోర్టులు, ఖజానాలు మున్నగునవి కలవు. మునిసిపాలిటీల ఆస్తికి ఆసాధారణ నష్టము జరిగెను. ఈ నష్టముయొక్క వివరములు తెలియలేదు. పోలీసులు, మిలిటరీవారు ఆస్తికి నష్టము చేసినట్లుగాని, ఆస్తిని తగులబెట్టినట్లుగాని వారు తెలియలేదు

ఢిల్లీ కాల్పులు

ఢిల్లీ కాల్పుల సమస్యను గోవిందదేశముఖ్‌గారి ప్రశ్నకు ప్రస్యుత్తర మొసంగుచు, యుద్ధశాఖ కార్యదర్శి త్రివేదీగారిటు చెప్పిరి:—

ఆగస్టు 11 వ తేదీన చాందీనీ చౌకులో మొదట గుంపులు కాల్చివచ్చెను, తరువాత మరి గూడ గాయపడిన వారి వైద్యసహాయమునకై ప్రభుత్వము వారి ఆంబులెన్సుకార్లు సిద్ధముగా నుంచబడెను. ఢిల్లీ ఆల్లరులలోని 61 మందికి ఆసుపత్రులలో వైద్యులు చికిత్సచేసిరి. విమానదాడి రక్షణ సిబ్బందిని గాయపడినవారిని తెచ్చుటకును, ఇతర విధములను తోడ్పడిరి. యితర డాక్టరులుగూడ గాయపడినవారికి చికిత్సచేసిరి. యిందుకు ప్రభుత్వమువారు అడ్డు చెప్పలేదు.

ఆల్లరులలో గాయపడిన బకనికి రక్తప్రసాదము గావింప నిరాకరించినమాట నిజమేనా యని నియోగిగారడిగిరి.

ఈ వివరం తాను వినలేదని త్రివేదీగారనిరి.

ప్రభుత్వమువారు విచారింతురా యని సర్దార్ శాంతసింగుగారడిగిరి.

ఆనీగారు: సభ్యులలో నెవ్వరికైనను యిందు విషయమై స్వయముగా తెలియునా? తమకు తెలిసిన సంగతులను సభ్యులు లేఖపుతో ప్రభుత్వమువారు విచారింపవీలగును.

నియోగి: ఒకసభ్యుని నుండి నే నీనూటిరింటిని సభవలుపల ఆతనిపేరు చెప్పనేనిద్దముగా నున్నాను. సభలోనే ఆతనిపేరు తెలుపవలసినదని చాలమంది సభ్యులు కేకలు వేసిరి.

విద్యారులకు సైనికశిక్షణము

చట్టోపాధ్యాయగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు 'యూనివర్సిటీ ట్రేయినింగుకోరు' వారికి యిదివరకంటె మంచి తర్ఫీదొసంగబడుచుండెననియు ఈ ఆల్లరుల నడంచుటకు వారిని నియమించు నుద్దేశ్యము లేదనియు త్రివేదీగారు చెప్పిరి. పోలీసులకు సహాయముగా 'అర్బన్ యూనిట్సు'ను పిలవవచ్చుననియు, ఈ దళములలో విద్యార్థి దళములు లేవనియు, ఇంతవరకు ఒక్క 'అర్బన్ యూనిట్' మాత్రము అల్లరులనడంచుటకు నియోగింపబడెననియు ఆయన చెప్పెను.

ఉప్పుకొరత

సముద్రముమీద ఉప్పువచ్చుటకు వీలుకాకపోవుటచేత ఈ సంవత్సరము మొదటి 7 మాసములలో ఉప్పు నిలువలు తగ్గెను. ఇప్పుడు తగినన్ని ఓడలుండుటచే ఉప్పు సమృద్ధిగా వచ్చుచుండెను. రాజపుటానా, యిర్కర్ గోవా, ఖేరాలలో సంవత్సరమునకు 140 లక్షల మణుగుల ఉప్పు పండుచున్నది. ఉత్పత్తిని హెచ్చింపవీలులేదు. రాజపుతానాలో చాల సరుకున్నది. తూర్పువారికి కావలసిన ఉప్పు కరాచీనుండి పంపవచ్చును. కాని రవాణాచేయుటలో కష్టములు కలవు. సముద్రముమీద ఉప్పు సంపవీలులేనిచో రైళ్లమీద పంపవలసియుండును.

ఈ బెంగాలులో ఉప్పుపరిశ్రమ యొక్క వగా అభివృద్ధి కాలేదు. (అ. ప్రె)

న్యాయస్థానవార్తలు:

కోర్టుధిక్కారం కేసు

మదరాసు, సెప్టెంబరు 16:— ఇండియన్ ఎక్స్‌ప్రెసుపత్రికలో ప్రచురణమైన ఒక ప్రకటనవిషయమై ఒక కేసు ఎగ్మూరులో మూడవ రాజధాని మేజస్ట్రేటు కోర్టుసంగు విచారణలో నుండగా ఆగస్టు 26 వ తేదీని ఇండియన్ ఎక్స్‌ప్రెసునందొక వ్యాసం ప్రకటించినందుకు ఆ పత్రిక సంపాదకుడు మద్రాసుకుడు ప్రచురణకర్తలపై అడ్వకేటుజనరలు మదరాసు హైకోర్టులో తెచ్చిన కోర్టుధిక్కారనేరపు కేసును ప్రధానజడ్జియు, న్యా॥ లక్ష్మణరావుగారును సెప్టెంబరు 22 వ తేదీకి వాయిదా వేసిరి.

శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగారు సంపాదకుని తరపున హాజరై కేసుయొక్క పార్టీలు మదరాసులో లేనందున కేసును ఒక వారంరోజులు వాయిదా వేయవలసినదిగా కోరిరి. ఆ కోరిక ప్రకారం కేసు సెప్టెంబరు 22 వ తేదీకి వాయిదా వేయబడెను.

ఉద్యోగుల మార్పు

మదరాసు, సెప్టెంబరు 16:— మహమ్మదు యూసుఫ్‌సాహేబుగారు, వేలూరు జెయిలు డిప్టీ సూపర్నెంటుగారు రాజమండ్రి సెంట్రలు జెయిలు సూపర్నెంటుగా మార్చబడిరి.

ఎ. జె. విలియంసనుగారు, (తిరుచినాపల్లి) వేలూరు సెంట్రలు జెయిలు డిప్టీ సూపర్నెంటుగ నియమింపబడిరి.

అసెంబ్లీలో చర్చ

(1-వ పేజి తరువాయి)

ఖురలీఖాన్, యస్. యం. దుబుసీయా, లాసను, ఫ్రాంకు ఆంథోనీ, జమ్నాదాసు మొహతా గారలు కలరు.

జోషీ, సర్దారు సర్దార్ సింగారలు జాతీయప్రభుత్వమును స్థాపించవలెనని కోరిరి.

బారోయిసర్గ సభ్యుడగు లాసనుగారు ప్రస్తుతపరిస్థితులలో అట్టిప్రభుత్వమును స్థాపించుటకుగల ఆటంకముగ నున్నట్లు తాము భావించిన కారణములను చెప్పిరి.

జోషిగారు

యస్. యం. జోషీగారు మాట్లాడుతూ క్రిప్సు సూచనలను కాంగ్రెసీ కాక ముస్లింలీగు హిందూమహాసభ, సర్ సత్రీ, జయకరుగారలుకూడా తిరస్కరించినదనియు ముఖ్యమైన విషయం బ్రిటిషు ప్రభుత్వానికి యిప్పుడేర్పడ్డ ప్రతిష్టంభాన్ని తొలగించుదామనే ఆకురతే యేమిన్నీ లేదని చెప్పవలసి ఉంటుందనిరి. శాసనోల్లంఘనోద్యమాన్ని తామంగీకరించమని చెప్పుతూ ప్రభుత్వంవారు తప్పుచేసినరనిరి. జాతీయప్రభుత్వాన్ని కాంగ్రెసేకాకుండా దేశమంతా కోరుతున్నది. కాంగ్రెసునాయకులను అరెస్టుచేసి ప్రభుత్వంవారే ముందుదెబ్బకొట్టిరి. అందుచేత వారికాంగ్రెసునాయకులను వంటనే వదలి సర్దుబాటు చేసుకోవలెను. నిర్బంధంలో ఉన్న కాంగ్రెసువారులు శాసనోల్లంఘనోద్యమమును ఆపివేయజాలరు. హోంమెంబరుగారు చెప్పినట్లు ముస్లిములు నిమ్నజాతులు కాంగ్రెసుతో జేరకపోయినా ప్రభుత్వపక్షమున గలరా అని వారడిగిరి. కాంగ్రెసు ముస్లిముల స్వయంనిర్ణయసూత్రమును అంగీకరించుట ధర్మమనియు, దానితో ప్రతిష్టంభము తొలగుననియు, బ్రిటిషువారి చేతులలోని అధికారమును లాగుకొనవచ్చునని యు వారు కాంగ్రెసుకు విజ్ఞప్తిచేసిరి.

సర్దారుసంతోసింగారు భారతదేశంలో ప్రభుత్వం తమ ఉద్యోగంలో ఉన్నవారి సమ్మతులను తీసుకుంటేనే నూటికి 90మంది భారతస్వాతంత్ర్యాన్ని కోరుతున్నట్లు తేలగలదని చెప్పిరి. ఈ మధ్య జరిగిన అల్లరులకు బాధ్యత ప్రభుత్వముమీదనే పూర్తిగా ఉన్నదనిరి. గాంధిమహాత్ముని అరెస్టుచేస్తే దేశంలో జరుగబోయేది యేమిన్నీ ఉండదని ప్రభుత్వంవారు అనుకొని ఉండరు. యుద్ధంగెలవలంటే ప్రభుత్వంవారు దేశంలోని ప్రజల సహకారాన్ని సర్వవిధాలా సంపాదించుట అవసరమని వారు చెప్పిరి.

ముస్లింలీగు సభ్యుని సూచన

ముస్లింలీగుసభ్యుడు మౌలానాజఫరలీఖానుగారు వెంటనే కాంగ్రెసునాయకులను వదలి రాజ్యాంగ ప్రతిష్టంభము తొలగిపోవునట్లు చేయవలెననిరి.

కాంగ్రెసు, ముస్లింలీగు యెప్పుడును రాయబారములకు అభ్యంతరంకలిగించలేదు. కాంగ్రెసుతో సాగకపోతే ముస్లిములు మైత్రిని నెరపుచున్నపుడు వారితో గలసి పనిచేసియుండవచ్చును. నిర్బంధవిధానమును విరమించవలెను. ముస్లిములు ప్రస్తుతం ఉద్యమములో చేరకపోయినా తమ హక్కులకై పోరాడెదరు. కాంగ్రెసు యెడల నిర్లక్ష్యభావముతో నుండుట తప్పు. నిర్బంధములోనున్న ఆనాయకులతో రాయబారము ప్రారంభించటం రాజనీతి. దానితో కాంగ్రెసుకు లేనుకు రాయబారములు జరుగుటకు తగినపరిస్థితి యేర్పడి భారత ప్రతిష్టంభము పరిష్కారమగుటకు దగిన అవకాశము గలుగును.

నే మవలిస్టు పక్షమునకు జెందిన జమ్నాదాసు మెహతాగారు భారతీయులంతాకలసి బ్రిటనుతో జేరి శత్రువుతో పోరాడవలెనని విజ్ఞప్తిజేసిరి దుమాసియా గారు యిప్పుడు దేశంలో జరుగుచున్న అల్లరులను నిరసిస్తూ గాంధిగారు ఉద్యమాన్ని ప్రారంభించటానికిముందు యీ విధంగా జరగకుండునని తెలుసుకొనియుండవలసిందనిరి. సర్ హెన్రిగిడ్నీ స్థానేవచ్చిన ఆంథోనీగారు మాట్లాడుతూ అధికసంఖ్యాక పక్షంవారు అల్పసంఖ్యాక పక్ష సహకారం పొందాలంటే న్యాయమైన వారిహక్కుల నొసంగవలెను గాని బెదిరించి లాభంలేదనిరి.

చర్చ యింకను రేపుకూడా జరుగును.

యుద్ధ మంత్రివర్గ భారతదేశ ప్రతినిధులు

లండనులో ప్రభుత్వమువారి విందు

లండను, సెప్టెంబరు 16:— బ్రిటిషు యుద్ధమంత్రివర్గమునందు ప్రతినిధులుగా ఇండియానుంచి ఇంగ్లాండుకు వెళ్లిన సర్ రామస్వామి మొదలియారుగారికిని, నవనగరు మహారాజా జాంసాహెబుగార్ల గౌరవార్థంగా నేడు ప్రభుత్వమువారు విందొసంగిరి. ఇండియా కార్యదర్శి అమెరీగారు ఆ విందుకు వచ్చిరి. మొదలియారుగారును, జాంసాహెబుగారును యుద్ధమంత్రివర్గపు సమావేశమునకు హాజరైరి. బ్రిటిషు మంత్రులతో మాట్లాడి పరిచయము చేసికొనుచున్నారు.

సర్ రామస్వామి మొదలియారుగారును, నవనగరు మహారాజా జాంసాహెబుగారును నేడు బకింహాం రాజమందిరంలో రాజుగారితో సంభాషించిరి.

అహమ్మదాబాదు మున్సిపల్ ఉద్యోగుల సమ్మె

బొంబాయి పూనాలలో విద్యార్థుల సమ్మెలు

పండిత నెహ్రూగారి లెక్కలు తనిఖీచేయ ప్రయత్నం

తంతివార్తల ఆలస్యం

దేశవ్యాప్తంగా దాదాపు తతిమా అన్ని రాష్ట్రములతో తంతి సంబంధాలు యింకా సరిగా లేవనిన్నీ తంతివార్తలు చాలా ఆలస్యమునవనిన్నీ తంతిప్రకటన చలుపుచున్నది.

అహ్మదాబాదు, సెప్టెంబరు 16:— రద్దుచేయబడిన అహ్మదాబాదు మునిసిపాలిటీ యొక్క ఆఫీసు సిబ్బంది నేడు ఆఫీసులో నుంటూ సమ్మెను ప్రారంభించిరి.

పారంగపూరు పోలీసుస్టేషను, జైపూరు పోస్టాఫీసులపై నేడు రాళ్లు రువ్వబడెను. పోలీసులు 9 మందిని అరెస్టుచేసిరి. 4 ఊరేగింపులు జరిగెనుగాని పోలీసులను చూడగనే వారు వెళ్లిపోయిరి. మాండ్వీవీధిలో టెలిఫోనుతీగెలు తెగగొట్టబడెను.

మునిసిపలు పాకీదొడ్ల ఇన్‌స్పెక్టరు ఆఫీసు రాత్రి తగులబెట్టబడెను. మంటలు తరువాత ఆర్పివేయబడెను. కొన్ని రికార్డులు కాలిపోయినవి.

బొంబాయి, సెప్టెంబరు 16:— నేడు బొంబాయి రాష్ట్రమంతటను పరిస్థితులు శాంతంగానుండెనని పత్రికాప్రకటన తెలుపుచున్నది.

అహ్మదాబాదులో సెప్టెంబర్ 13 తేదీని ఒక అల్లరి జరిగినట్లు సమాచారం తెలిసెను. అనేకఊరేగింపులను పోలీసులు టేర్‌గాస్ నుపయోగించి చెదరగొట్టిరి. కాని జనసమూహము ప్రదర్శనాలు మానకపోవుటవల్ల స్వరక్షణార్థం యిద్దరు పోలీసుఆఫీసర్లు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను. ఒక వ్యక్తి గాయపడినట్లు తెలుపబడుచున్నది.

సూరత్ జిల్లా విద్యాసంఘం రద్దు

సూరత్ జిల్లా విద్యాసంఘ సభ్యులు ఎక్కువమంది అధ్యక్షుడు ఉపాధ్యక్షుడుతో సహా తమపదవులకు రాజీనామా నిచ్చుటా లేక అరెస్టుఅయియుండుటో జరిగియున్నందున ఆ సంఘమును బొంబాయి ప్రభుత్వం సెప్టెంబరు 16 నుండి 6 నెలలవరకు రద్దుచేసెను.

కర్ఫ్యూ ఉత్తరువు

బొంబాయిలో కర్ఫ్యూ ఉత్తరువు కాలం కొంత తగ్గింపబడెను.

విద్యార్థుల అరెస్టు

ఎల్‌ఫిన్‌స్టన్ కాలేజి విద్యార్థులిరువురిని వారివాళ్ళ ఉదయం కాలేజీలో కాంగ్రెసు ఉద్యోధవాక్యాలు అరచినందులకు అరెస్టు చేయబడిరి. వారితో తతిమ విద్యార్థులందరు చేరి అదేకేకలు వేసిరి. కాలేజి తరువాత ఆనాటికి మూసివేయబడెను.

కాంగ్రెసు జెండాలు చేతబెట్టుకొని కాంగ్రెసు ఉద్యోధవాక్యాలు పలుకుచుండిన మరి ముగ్గురు యువకులనుకూడా పోలీసులు నిర్బంధించిరి. అక్కడ సమిగూడిన జనమును చెదరగొట్టిరి.

పండిత నెహ్రూ లెక్కలను తనిఖీచేయ కోరిక

బొంబాయి, సెప్టెంబరు 16:— బొంబాయి బ్రాంచి అండ్ కంపెనికి చెందిన శ్రీ కమలనయన బజాజ్ గారిచ్చిన ఒక బాలీసు ఉద్యోగి వచ్చి ఆకంపెనీలో పండిత జవహర్‌లాలు నెహ్రూగారికి గల స్వంతప్రైవేటుయొక్క లెక్కలను తెలుపవలెనని కోరిరి. ఆలెక్కలు చూపుడని ఇండియాప్రభుత్వంవారి ఉత్తరువులేనిదానని తెలుపవలెనట్లు బజాజ్ గారు చెప్పిరి.

పూనాలో కళాశాలల పికెటింగు

పూనా, సెప్టెంబరు 16:— పరశురామభావు, భర్గాసన్ కళాశాలలను మరియు యీవాళ విద్యార్థులు పికెటింగు చేసిరి. మాడరన్ హైస్కూలు విద్యార్థులు బస్సులు మోటారుబండ్లపైన రాళ్లు రువ్విరి. అనేకులను పోలీసులు అరెస్టుచేసిరి. తతిమవారు పారిపోయిరి.

బహుష్టు నిలచిపోయిన విచారించవద్దు

కవిరాజచక్రవర్తి ఋతుదాయిని

(RITUDAYENEE) 6 మందులతో 1 రూపాయి. పెలరు 2/- పోస్టేజి అణాలు 8/- సంవత్సరకాలం ఉపయోగించదగిన తాత్కాలికంగా రు 2/- శాశ్వతంగా రు 3/- ఇంగ్లీషులో జాబులువ్రాయుడు బ్రిటిషు పోస్టేజీస్టాంపులు తీసుకుంటాం.

KJ. S, K. CHAKRAVERTY,
Beat No, 6, Sirajganj, BENGAL.

మునసబ్ పరీక్ష పుస్తకములు

గ్రామ మునసబుల పరీక్షా ప్రశ్నలు, మొదటి, రెండవ భాగములు, నూరనముగా రీప్రింటు చేయబడి, అచ్చుగూడను సిద్ధముగా నున్నవి. వలయువారు.

అడ్రసు:— బాలేమర్తి నాగభూషణరావు, అరంకిబుచేలు, గుంటూరు.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రిజిష్టర్డు. గర్భములకారు. ఆరోగ్యమును, దీరపక్ష పద్ధతి ప్రావమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 308.

చర్మాసబ్బులు

వాడుడు.

"ఇందులో క్రొవ్వు చేరదు.
ఇవి చేపోత సబ్బులు. పూర్తిగా స్వదేశీవి.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రిలవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

కొద్ది ప్రతులు మాత్రమే గలవు. త్వరపడుడు!!

అనుభవ హోమోపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్